ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
శనివారం 06, జనవరి 2024 16 పేజీలు



## ఖమ్మం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సునీల్‌దత్

16వ పేజీలో...

# కాంగ్రెస్ ఖాతాలోకే.. ఖమ్మం పార్లమెంట్



- సోనియాగాంధీని ఆహ్వానిస్తున్న టీపీసీసీ నేతలు
- సానుకూల స్పందన వచ్చినట్లు ప్రచారం
- ఎవరు పోటీ చేసినా కాంగ్రెస్‌కే విజయావకాశాలు
- సోనియా రాకపోతే తమకే ఇవ్వాలంటున్న రేణుక, షర్మిల, వీహెచ్

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం**

ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకునే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలలో జిల్లాలో తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకున్న కాంగ్రెస్ సునాయాసంగానే పార్లమెంట్ స్థానాన్ని సైతం తన ఖాతాలో వేసుకోబోతోంది. అభ్యర్థి ఎవరైనా గెలుపు నల్లేరు మీద నడకే అయినప్పటికీ కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఇక్కడ పోటీ చేసే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతుండడంతో విపక్షాలు సైతం ఈ స్థానంపై ఆశలు వదులుకుంటున్నాయి.

ఖమ్మం పార్లమెంట్ స్థానం నుండి సోనియా పోటీ చేయాలని టీపీసీసీ తీర్మానం చేసి అధిష్టానానికి పంపించగా ఈ మేరకు ఢిల్లీ నుండి కూడా సానుకూల స్పందన వచ్చినట్లు సమాచారం. ఒక్క తెలంగాణలో కాకుండా సోనియాగాంధీ పోటీ మిగిలిన రాష్ట్రాలపై ఏ విధంగా ప్రభావం చూపుతుందన్న అంశంపై ఢిల్లీ వర్గాలు ఇప్పటికే ఒక అంచనాకు రానట్లు తెలిసింది. అయితే సోనియా గాంధీ ముందున్న స్థానాలలో ఖమ్మంకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ నేతల ద్వారా తెలుస్తోంది. ఒక వేళ టీపీసీసీ ఆహ్వానాన్ని మన్నించి సోనియాగాంధీ ఖమ్మంలో

2 లో..



16వ పేజీలో...

# గ్రామాల బాట పట్టిన మంత్రి తుమ్మల

- తండాల్లో ప్రజలతో మమేకం
- గ్రామసభల్లో ఆకస్మిక తనిఖీలు
- ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన
- సూర్యాతండా, రాంక్యాతండా, శివాయిగూడెం సందర్శన

**రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి 05:** రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం గ్రామాల బాట పట్టారు రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో భాగంగా రఘునాథపాలెం మండలం నుంచి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన దర ఖాస్తుల స్వీకరణ జరుగుతున్న గ్రామ సభలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు.

# ఆ పోస్టుకి పాతిక లక్షలా

- బిఆర్ఎస్ పాలనలో బరితెగింపు అమ్మకాలు
- లంచం రికవరీకి అడ్డగోలు అవినీతి
- వసూళ్ళకు తెగబడుతున్నట్లు గుసగుసలు
- ఈ అధికారిపై ఇప్పుడైనా చర్యలుంటాయా

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేటతో సహా మరో రెండు మొత్తం కలిపి మూడు నియోజకవర్గాల్లో విస్తరించి ఉన్న ఓ కీలక శాఖ లోని అంతే కీలక పోస్టొకటి లాకర్లు నింపుతుందనే విషయం కొత్తదేమీ కాదు. మరి దీనికింత గిరాకీ ఉన్నప్పుడు "ఈరంగంలో రాటుదేలిన సీనియర్లు" వదిలిపెడతారా ? ఛస్తే విడిచిపెట్టరు. పైగా సీనియర్లు కాబట్టి ఇంతకుముందే



2 లో..

16వ పేజీలో...



## పటిష్ట పర్యవేక్షణ, భద్రత నడుమ దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

# ఫైనాన్స్ కంపెనీ వేధింపులకు గిరిజన రైతు బలి



- -పంట అమ్మి కడతానన్నా వినిపించుకోని కంపెనీ ప్రతినిధులు
- -ఫైనాన్స్ కంపెనీ వేధింపుల వల్లే మానాన్న ఆత్మహత్య చేసుకున్నాడు
- -మృతుని కొడుకు భరత్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- -కేసు నమోదు చేసిన పోలీసులు

2 లో..

# మట్టి దోపిడీ మొదలు

- అధికారం మాటున అక్రమాలు
- రూ.వేల విలువైన చీకటి వ్యాపారం
- తెల్లవార్లూ సాగిన లూఠీకాండ
- అప్రమత్తం కాకుంటే ఎంఎల్ఎకి అప్రదిష్ట

8వ పేజీలో...

# కాంగ్రెస్ ఖాతాలోకే ఖమ్మం పార్లమెంట్

**(మొదటి పేజీ తరువాయి..)**

పోటీ చేస్తే విపక్షాలు ఈ స్థానంపై పూర్తిగా ఆశలు వదులుకునే పరిస్థితి ఉండగా ఒక వేళ సోనియాకు బదులుగా పార్టీ మరో అభ్యర్థిని రంగంలోకి దింపినా సునాయాస విజయమే వచ్చే అవకాశాలున్నాయి.

ఓ వైపు సోనియా గాంధీ అంగీకారం కోసం వేచి చూస్తున్న టీపీసీసీ ఒక వేళ ఆమె నిరాకరించిన పక్షంలో ప్రత్యామ్నాయంగా కూడా పలువురు నేతల పేర్లను పరిశీలిస్తుంది. ఖమ్మం పార్లమెంట్ స్థానం నుండి పోటీకి ఎందరో ఆశావహులు ముందుకు వస్తుండగా వారిలో ప్రధానంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని, వీహెచ్ హనుమంతురావు, పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, వైఎస్ షర్మిల, తుమ్మల యుగందర్, వివిసి రాజేంద్ర ప్రసాద్‌ల పేర్లు వినిపిస్తున్నాయి. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిత్వం కోసం నేతల నడుమ తీవ్ర పోటీ నేలకొన్న నేపథ్యంలో తాజాగా సోనియా గాంధీ పోటీ చేస్తారని ప్రచారం జరుగుతుండటం ఆమె పోటీ ఖరారు అయితే టీపీసీసీకి అభ్యర్థుల ఎంపిక విషయంలో పెద్దతలనొప్పి తప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఏదైమైనప్పటికీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని శాసన సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీలతో విజయం సాధించి మంచి జోష్‌లో ఉండడంతో అభ్యర్థి ఎవరైనా ఖమ్మం స్థానం కాంగ్రెస్ ఖాతాలోకే అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

# ఆ పోస్టుకి పాతిక లక్షలా ?

**(మొదటి పేజీ తరువాయి..)**

స్థితిమంతులయ్యారాయె. ఇక ఎదురేముంది. దానికితోడు కెసిఆర్ సాబ్ పెత్తనమంతా " స్థానికానికే" దఖలు పరిచారు. ఇన్ని సానుకూలతల మధ్యన మునుపు సర్కార్‌లో ఓ కీలక అధికారి తన పోస్టుకు ఏకంగా పాతిక లక్షల రూపాయలు నజరానాగా ముట్టజెప్పుకుని మరీ సీటుని కొనుక్కున్నారట. ఈ ఆరోపణలపై ఆరోజుల్లోనే "పాలకుల గుప్పెట్లో వ్యవస్థలు" శీర్షికన వార్త ప్రచురించడం జరిగింది. కాలం గిర్రున తిరిగి కాంగ్రెస్ గద్దెనెక్కింది. ఇలా దొడ్డిదారిన "స్థానికానికి" లక్షలిచ్చి కొనితెచ్చుకున్న బాబుల మీద కన్నేసింది. దీంతో అనేక విషయాలు వెలుగు చూస్తున్నాయి. "స్థానికానికి" పాతిక లక్షలిచ్చారో లేదో ఎవరూ సాక్ష్యముండరు. కానీ రాష్ట్రమంతా ఆరోజుల్లో ప్రతిపక్షాలు సయితం గగ్గోలు పెట్టాయి. ఈవిషయాన్ని పక్కన పెడితే ఇప్పుడు ఇలాంటి కీలక పోస్టులమీద కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రముఖులు సమీక్ష జరుపుతున్నారు. అన్ని లక్షలిచ్చి కొనుక్కున్నాక ఆ పెద్దసార్‌లు ఖాళీగా కాలం గడిపితే రికవరీలెలా వస్తాయి. కదా.,అందుకని సార్ చార్జితీసుకోగానే కలెక్షన్లు మొదలెట్టేశారట. ఈపాటికి ఆ పాతిక రీఎంబర్స్ అయినట్టే అంటున్నారు. ఇకపై చేయబోయే బ్యాటింగ్ "బోనస్" అన్నమాట. కానీ ఇంతలోనే సర్కార్ మార్పు పాపం వాళ్ళపాలిట శాపమైందనే వ్యాఖ్యలు వినపడుతున్నాయి. లంచాలిచ్చి పోస్టులు కొనుగోలు చేయగలిగే "ఓపెన్ మార్కెట్" సౌకర్యాన్ని అందించడం మూలానే, వీళ్ళు వాటిని అధిక ధరలకు పెట్టి కొనుగోలు చేయగలిగారు.

ఆ కారణంచేత ఆ సర్కార్‌మీద వీళ్ళకి ఇంతోఅంతో ప్రేమాభిమానాలు సహజం కదా. దీంతో గడచిన ఎన్నికల్లో బిఆర్ఎస్‌కి శక్తివంచన లేకుండా తమ విశేష సేవలందించారనే నివేకలు ప్రభుత్వానికి చేరాయి. మరి తదుపరి చర్యలు ఏముంటాయో తెలియదు. ఇలాంటి అధికారుల వల్ల అవినీతి విచ్చలవిడిగా రాజ్యమేలుతున్నది. ప్రతీదాన్నీ వ్యాపారంగానే చూసే పరిస్థితి దాపురించింది. ఈ ప్రభుత్వమైనా దీన్ని నియంత్రిస్తుందో.,ఈ సీనియర్లు మళ్ళీ ఇక్కడా చెంచాగిరి చేస్తే వీళ్లే లాభమని కొనసాగిస్తారో కూడా అనుమానమే. ఎక్కడైనా పెత్తనం "గాంధీగారి బొమ్మ ఉన్న" కరెన్సీదే కదా.

# ఫైనాన్స్ కంపెనీ వేధింపులకు గిరిజన రైతు బలి

**చర్ల, ప్రభాతవార్త:**

ఓ ఫైనాన్స్ కంపెనీ వేధింపుల వలన గిరిజన రైతు మృతిచెందాడు. దుమ్ముగూడెం మండల పరిధిలోని గోవిందాపురం గ్రామానికి చెందిన గిరిజన రైతు కొమరం రామారావు(55) ఓ ప్రైవేటు కంపెనీకి చెందిన సంస్థ నందు ట్రాక్టర్‌కు ఫైనాన్స్ తీసుకొని సకాలంలో చెల్లింపులు చేస్తున్న సదరు సంస్థ ప్రతినిధులు అధిక వడ్డీ భారాన్ని రైతుపై రుద్దుతూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇటీవల కాలంలో సదరు ఫైనాన్స్ కంపెనీ తనను మానసిక వేదనకు గురి చేస్తుందని రైతు పలువురు దగ్గర వాపోయిట్లు సమాచారం. గురువారం మధ్యాహ్న సమయంలో కలివేరులో ట్రాక్టర్ వరికోత కోస్తున్న సమయంలో కంపెనీ ప్రతినిధులు వచ్చి ఫైనాన్స్ కట్టలేదు. ట్రాక్టర్ సీజ్ చేసి తీసుకెళ్తామని హెచ్చరించారు. పంట అమ్మి కడతానన్నా కంపెనీ ప్రతినిధులు వినిపించుకోలేదు. దీంతో వారితో పాటు వస్తానని చెప్పి పురుగుమందు డబ్బాను కొనుక్కొని సేవించి ఇంటికి చేరుకున్నారు. తన ఇంటికి వచ్చిన సదరు ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు ఫైనాన్స్ సంబంధించిన వడ్డీ డబ్బులు కట్టాలంటూ నానా ఇబ్బందులకు గురిచేయడంతో పంట అమ్మి కడతానని చెప్పిన ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు వినిపించుకోలేదని తెలిసింది. దీంతో ముందస్తుగానే పురుగు మందు తాగిన రైతు అపస్మారక స్థితిలోకి చేరుకుంటున్న క్రమంలో కంపెనీ ప్రతినిధులు కనికరం లేకుండా అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో అపస్మారక స్థితిలో ఉన్న రైతును స్థానికులు గుర్తించి భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. జరిగిన సంఘటనపై మృతుడి కుమారుడు చర్ల పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. గ్రామంలో అందరితో కలిసిమెలిసి జీవించే రామారావు మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటనకు కారణమైన ఫైనాన్స్ కంపెనీ వారిపై కఠిన చర్యలు తీసుకొని బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.

**–కేసు నమోదు చేసాం: ఎస్ఐ టివిఆర్ సూరి**

దుమ్ముగూడెం మండలానికి చెందిన కొమరం రామారావు మృతి పట్ల ఆయన కుమారుడు భరత్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని, విచారణలో కంపెనీ ప్రతినిధుల వేధింపుల వలనే ఆత్మహత్య చేసుకున్నట్లు తేలితే బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# వసతిగృహాన్ని తనిఖీ చేసిన ఎంపిపి

**నకిరేకల్, జనవరి 5,ప్రభాతవార్త**

నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు శుక్రవారం పట్టణంలోని యస్‌యల్‌బిసి హస్టల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నకిరేకల్ మండలకేంద్రంలోని యస్ యల్ బిసి విద్యాలయాన్ని తఖిచేసి, వసతి ఏర్పాట్ల గురించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి,విద్యలో ప్రతిభచూపించి వున్నతస్థాయిలో నిలవాలని విద్యార్థులను సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి జనవరి 5 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు

**నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం**



**కట్టంగూర్, జనవరి 5,ప్రభాతవార్త**

కాంగ్రెస్‌పార్టీతోనే పేదలకు అన్నివిధాలుగా మేలు చేకూరుతుందని నకిరేల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట స్థానిక సర్పంచి చెనగోని సతీష్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తే 6 గ్యారంటీ స్కీమ్‌లను అమలు చేస్తాం అన్ని చెప్పిన వెంటనే ఆచరణలోకి తీసుకువస్తుందన్నారు. 48 గంటల్లోనే మహిళలకు ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి, ఆరోగ్యపథకం ద్వారా 10 లక్షలకు పెంపు స్కీమ్‌లను అమలు చేశామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య,మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి,స్పెషల్ ఆఫీసర్ విజయేందర్‌రెడ్డి,పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్,మండల తహశీల్దార్ డొంకెన స్వప్న,ఎంపిడిఓ పోరెండ్ల సునీత,ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, ఎపిఎం చౌగోని వినోద, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

# ప్రోస్థోడాంటిక్స్‌పై జాతీయ స్థాయి వెబినార్

**నార్కట్‌పల్లి, జనవరి 5 ప్రభాతవార్త**

ఫుల్ మౌత్ రిహాబిలిటేషన్ మరియు అక్లూషన్ పై నార్కట్‌పల్లి మండలంలోని కామినేని ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి వెబినార్‌లో దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉన్న కళాశాలలకు చెందిన 518 మందికి పైగా విద్యార్థులు, ప్రొఫెసర్లు పాల్గొని తమ తమ అనుభవాలను నూతన ఆవిష్కారాలను పంచుకున్నారు.ప్రధాన వక్తలుగా వ్యవహరించిన బెంగళూరు ప్రభుత్వ డెంటల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా॥అనూప్ నాయర్, చెన్నై సవిత డెంటల్ కళాశాల ప్రొఫెసర్ డా॥సురేష్ వి.భట్ వెబినార్ అంశాలపై సమగ్రంగా విశదీకరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కామినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ చైర్మన్ కామినేని సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ డా॥శశిధర్, ప్రిన్సిపల్ ఆర్గనైజింగ్ చైర్మన్ డా॥పి.మహేశ్, ప్రోస్థోడాంటిక్స్ విభాగం ప్రొఫెసర్ డా॥అనులేఖ, ప్రొఫెసర్ సైంటిఫిక్ కమిటి చైర్మన్ డా॥సుధీర్ యన్, తదితర వైద్యుల బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇంటింటికి అయోధ్య శ్రీరామ అక్షితలు

వైరా, జనవరి05,(ప్రభాతవార్త):
శ్రీ వైరా కోదండరామస్వామి దేవాలయంలో జనవరి1,2,15వ తారీఖు వరకు అక్షింతలు పంచే ప్రక్రియలో భాగంగా శుక్రవారం రెండో రోజు శుక్రవారం మహాలక్ష్మి అమ్మవారి వారి గుడి సంతబజార్ మెయిన్ రోడ్డులో ఇంటింటికి వెళ్లి దేవాలయ ఫొటోను అక్షింతలను అందించారు. అయోధ్య అక్షింతలను ఇంటింటికి వచ్చి ఇచ్చిన భక్తులకు సాంప్రదాయ పద్ధతి వస్త్రధారణతో వచ్చిన భక్తులకు సాదర స్వాగతం పలుకుతూ



పవిత్ర అయోధ్య అక్షింతలను ముందుగా సిద్ధం చేసుకున్న అక్షింతలు హారతి పళ్లెంలో శ్రీరామ భక్తులు అందించిన అక్షింతలను స్వీకరించారు. హనుమాన్ శ్రీరామ భక్త బృందం సభ్యులు మాట్లాడుతూ అక్షింతలను జనవరి22వ వరకు ప్రతిరోజు శ్రీరామ జయరామ జయ రామ తారక



మంత్రాన్ని ప్రతిరోజు 108 సార్లు పఠిసూనత పూజించాలని తెలిపారు. 22వ తారీఖున హిందువు తమ తమ ఇంటిని అందంగా అలంకరించి ఇంటి ముందు పెద్ద పెద్ద ముగ్గులు వేసి రాత్రి కాగానే ఐదు దీపాలు వెలిగించి శ్రీరాముని పట్ల హిందూ ధర్మం పట్ల మనకున్న భకినత ప్రవర్తన చాటాలని తెలిపారు. కోదండ రామాలయం అర్చకులు ఆరుట్ల సతీష్‌కుమార్ చార్యులు భక్తులకు సూచనలు చేశారు. కోదండ రామాలయంలో 22వ తారీఖు ఉదయం 10గంటల నుండి సామూహిక శ్రీరామ తారక మంత్రం హనుమాన్ చాలీసా భజనలు చేస్తూ మధ్యాహ్నం 12గంటలకు అయోధ్యలో జరిగే ప్రాణ ప్రతిష్ఠ ప్రత్యక్ష కార్యక్రమాన్ని టీవిల్లో తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి గృహములకు చేరుకొని పూజా మందిరంలో ఉంచిన అక్షింతలను కుటుంబ సభ్యులంతా శిరస్సు పై చల్లుకొని కొన్ని అక్షింతలను భద్రపరిచి పుట్టినరోజు పెళ్లిరోజున ఉపయోగించుకోవాలని కోదండ రామాలయ అర్చకులు ఆరుట్ల సతీష్‌కుమార్‌చార్యులు తెలిపారు. ఇంటింటికి గురువారం శుక్రవారం రోజున శ్రీరామ హనుమాన్ భక్త బృందం కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు రూట్ మ్యాప్‌లో ఇంటింటికి వెళ్లి స్వామి వారి అక్షింతలను



దేవాలయం ఫొటోలను అందించారు. ఈ కార్యక్రమంలో అనుమోలు రజిత, సాదుల తిరుమల, కొడుమూరి మహాలక్ష్మి, చోడవరపు మౌనిక, మిట్టపల్లి రాజ్యలక్ష్మి, గజ్జల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### పాత కక్షలతో వేటకొడవలితో చేతులు నరికివేత

ఎర్రుపాలెం,జనవరి 5, (ప్రభాతవార్త) :



ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామ శివారులో బనిగండ్లపాడు గ్రామానికి చెందిన బలగాని మల్లేశ్వరరావు తండ్రి సుబ్బారావు 24సంవత్సరాలు గౌడ వ్యవసాయ కూలి చేస్తున్నారు. గ్రామ శివారులో గల పొలములో కూలి పనులు ముగించుకొని తిరిగి శుక్రవారం సాయంత్రం 6గంటల సమయంలో మార్గ మధ్యలో బనిగండ్లపాడు గ్రామానికి చెందిన నాయుడు శ్రీనివాసరావు తండ్రి వీరభద్రం వారు పాత గొడవలు మనస్సులో పెట్టుకొని కొట కత్తితో బలగాని మల్లేశ్వరరావుపై దాడి చేసి, గాయపరిచి పారిపోయాడు. గాయలైన వ్యక్తిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్‌లో చేర్పించారు. ఈ సంఘటనపై తన కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా ఎర్రుపాలెం ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఆరుగురిపై బైండోవర్ కేసులు నమోదు



కల్లూరు, జనవరి 5, (ప్రభాతవార్త)
కల్లూరు మండల పరిధిలోని కొత్తబోడిమల్లె, హనుమతండ, బత్తులపల్లి తదితర గ్రామాలలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ఆరుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ శాఖ ఎస్సై వెంకటేష్ తెలిపారు. వీరిని తహశీల్దార్ పులి సాంబశివుడు ముందు శుక్రవారం ప్రవేశపెట్టారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది నాగరాజు, విల్సన్, విజయ్, నరసింహ పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలి:డిఇఓ

కొణిజర్ల, జనవరి05,(ప్రభాతవార్త):
పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థుల భవిష్యత్తులు కొరకు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని శుక్రవారం ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ కోరారు. మండల పరిధిలో గల తనికెళ్ల గ్రేస్ జూనియర్ కళాశాల నందు శుక్రవారం 4 మండలాల ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై పదో తరగతి విద్యార్థుల యొక్క ప్రగతిపై సమీక్షించారు. ఈ సమీక్షలో పదో తరగతి విద్యార్థుల ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతుల గురించి నిర్వహిస్తున్న పరీక్షల గురించి విద్యార్థుల హాజరు గురించి సమీక్ష చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా



విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా ఉపాధ్యాయులు ఎక్కువగా సెలవులు ఉపయోగించుకోకుండా విద్యార్థుల భవిష్యత్తు కొరకు సమిష్టిగా కృషి చేయాలని కోరి విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంచే విధంగా ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం కొరకు ధాతల సహకారం తీసుకోవాలని కోరారు. అలాగే పదో తరగతి విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా ఖాళీగా ఉన్న పోస్టుల్లో వేరేపాఠశాలలో అదనంగా ఉన్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంఈవో రవికుమార్, కొణిజర్ల మండల విద్యాశాఖ అధికారి మోదుగు శ్యాంసన్, కొణిజర్ల, వైరా, చింతకాని, బోనకల్ మండలాల నోడల్ ఆఫీసర్లు, అబ్రహం, మాధవరావు, శ్రీనివాసరావు, పుల్లయ్య, నాలుగు మండలాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మాధవరావు, సీఆర్పిలు పాల్గొన్నారు.

### ఎస్‌బిఐ సీనియర్ క్యాషియర్ రమేష్ మృతిపట్ల ఎమ్మెల్యే సంతాపం



ఇల్లందు,అర్బన్,జనవరి, (ప్రభాతవార్త)5:
పట్టణంలోని ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచిలో సీనియర్ క్యాషియర్ పనిచేస్తున్న బోశాల రమేష్ ఆకాల మృతి చెందటం పట్ల ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు,మాజీ మున్సిపల్ మడత వెంకటగౌడ్ పట్టణ ప్రముఖులు అయన మృతదేహన్ని సందర్శించి పూలమాలవేసి నివాళిలర్పించారు. మాట్లాడుతూ,బ్యాంకు పరంగ అయన ఖాతాదారులతో పాటు,బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కరంకోసం అయన చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు.అయనకు నివాళిలర్పించిన వారిలో కౌన్సిలర్లు పద్మవతి,రవి,కాంగ్రెస్ నాయకులు డానియల్,జాఫర్‌తదితరులు పాల్గొన్నారు,

# 13వ వార్డులో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

వైరా, జనవరి05,(ప్రభాతవార్త):
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ప్రజా పరిపాలన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ప్రజా పరిపాలన కార్యక్రమాన్ని మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ప్రారంభించారు. అనంతరం అధికారులు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వైరా మున్సిపాల్ అసిస్టెంట్ కమీషనర్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ నాల్గో తారీఖు వరకు వైరా మున్సిపాలిటీ పరిధిలోని వార్డులను 4800 దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు. 6వ తారీఖు ఈ ప్రక్రియ




పూర్తవుతుందని, ఎవరైనా దరఖాస్తులు చేసుకోని వారు ఉంటే వైరా మున్సిపాలిటీలో అందించవచ్చునని ఆయన తెలిపారు. అధికారులు స్పెషలాఫీసర్ సత్యనారాయణ,



అగ్రికల్చర్ ఆఫీసర్ పవన్‌కుమార్, మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

### జోరుగా అక్రమ మట్టి రవాణా చోద్యం చూస్తున్న యంత్రాంగం

దమ్మపేట, జనవరి 5 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని మందలపల్లి పరిసర ప్రాంతాల్లో జోరుగా మట్టి రవాణా సాగుతుంది. యధేశ్చగా మట్టి రవాణా సాగుతున్నప్పటికి సంబంధిత అధికారులు ఏమీపట్టనున్నట్లు చోద్యం చూస్తున్నారు. ప్రతీ రోజు రాత్రి దాదాపు 3 జెసిబిలు, 30 నుండి 40 ట్రాక్టర్ల సాయంతో రాత్రికి రాత్రే కొండలను తవ్వేస్తు చదును చేస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. విచ్చలవిడిగా రాత్రి సమయాల్లో ట్రాక్టర్లు మట్టిని తరలిస్తుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రెవెన్యూ కార్యాలయానికి, పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఈ తతంగం అంతా జరుగుతున్నా సంబంధిత యంత్రాంగం పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎర్రని మట్టిని ప్రైవేట్ స్థలాలకు తరలిస్తూ లక్షల్లో బేజులు నింపుకుంటున్నట్లు తెలుస్తోంది. వెంటనే సంబంధిత యంత్రాంగం అక్రమ మట్టి తవ్వకాలకు, తోలకాలకు అడ్డుకట్ట వేయాలని, మట్టిని అక్రమంగా తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.






# ఈనెల 12 ఢిల్లీలో నిర్వహిస్తున్న పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయండి

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యు.హరీష్**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*



ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ భద్రాచలం స్థానిక కళాశాలలో ప్రచారం నిర్వహించారు. జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ వరకు అజిత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది. 2020 ఎన్ఈపీ నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 12న ఏఐఎస్ఎఫ్ ఆధ్వరనయలో ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్నామని, స్వచ్ఛందంగా విద్యార్థులు పార్లమెంట్ మార్చుకు తరలిరావాలని ఆయన దిశ నిర్దేశం చేశారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని భారతదేశంలో ప్రవేశపెడుతూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పావులు కలుపుతుందని, దేశంలో 19 రాష్ట్రాలు ముక్తకంఠంతో నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తున్నాయని తెలంగాణ ప్రభుత్వం కూడా నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ నిర్ణయం తీసుకోవాలని, నూతన జాతీయ విద్యా విధానం ద్వారా ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయీకరణ పేరుతో విద్యాహక్కును భంగం కలిగించే స్కీములతో పేద అట్టడుగు స్థాయి విద్యార్థులు ఉన్నత విద్యను చదవకుండా అడ్డుకోవడానికి కట్టే ప్రయత్నం ఈ నూతన జాతీయ విద్యా విధానం అని, పురాతన సంస్కృతిని మళ్లీ విద్యార్థుల్లో అలవాటు చేస్తూ విద్యార్థుల్లో విష బీజాలు నాటే ప్రయత్నం చేస్తున్న ఈ ఎన్ఈపీ న్యూ ఎడ్యుకేషన్ పాలసీని ఏఐఎస్ఎఫ్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు రాజు, నీలాద్రి, రమ్య, అనూష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో అన్నదానం

*భద్రాచలం అర్భన్, ప్రభాతవార్త:*



భద్రాచలం పట్టణంలో కూనవరం రోడ్‌లో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిర్ వద్ద పట్టణానికి చెందిన కొంజర్ల సుధీర్ కుమార్తె హాసిని పుట్టినరోజు సందర్భంగా దుర్గా స్వీట్స్ బిర్రు సుధాకర్ సరిత దంపతుల ఆధ్వర్యంలో చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రిన్సిపాల్ గీత, కృష్ణ, వాసవి, ప్రకాష్, సాకేత్, ఉపాధ్యాయురాలు ఎల్.సింధు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫాంలు కుట్టుటకై దర్జీల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలం ప్రభాతవార్త:*

2023-24 విద్యా సంవత్సరంకు గాను ఖమ్మం రీజియన్‌లో గల 8 ఈఎంఆర్ఎస్ పాఠశాలలకు యూనిఫామ్ కుట్టుటకు అర్హులైన ఎస్టీ గిరిజన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన గిరిజన అభ్యర్థులు ఈనెల 8వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు రూ.1000 దరఖాస్తు ఫారంతో ప్రాంతీయ సమన్వయ అధికారి గిరిజన గురుకులాల సంస్థ ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం నందు సమర్పించాలని, ఇంకా ఏమైనా వివరాల కొరకు 99497 23291, 9182 552138 నెంబర్‌లకు ఫోన్ ద్వారా తెలుసుకోవాలని ఆయన కోరారు.

## భక్తిశ్రద్ధలతో భవానీ ఇరుముడుల కార్యక్రమం

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



దుమ్ముగూడెం మండల పరిధిలోని సున్నంభట్టి గ్రామంలో భవానీ దీక్ష చేసిన స్వాముల ఇరుముడుల కార్యక్రమం శుక్రవారం ఆ గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆయలంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 21 రోజుల పాటు భవానీ మాల దారులు దీక్షలు చేసి, విజయవాడ కనకదుర్గ అమ్మవారి దర్శనం కోసం శుక్రవారం ఇరుముడులు కార్యక్రమాన్ని నిర్వహించి, దర్శనానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి ఎంబడి అర్జున్‌రావు, అశోక్, రాజు, ముత్యాలరావు, తదితర స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## నేత్రానందపర్వంగా విలాసోత్సవం

**-ఆకట్టుకున్న చిన్నారుల నృత్యప్రదర్శన**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగమైన విలాసోత్సవం నేత్రానందపర్వంగా జరిగింది. శుక్రవారం శ్రీస్వామి వారు వశిష్ట మండపం (100 గదుల సత్రం)లో వేంచేసి భక్తుల సేవలను స్వీకరించారు. ముందుగా శ్రీస్వామి వారిని శ్రీవీరరాఘవస్వామిగా అలంకరించి చంద్రప్రభ వాహన పల్లకీలో ఆశీనులను చేశారు.



వేదమంత్రాలు, భక్తుల జయజయ ధ్వానాలు, నీరాజనాలు,జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అనే నామ ఘోష నడుమ ఊరేగింపుగా శ్రీస్వామి వారిని వశిష్ట మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ముఖ్య అర్చకుడు కోటి విష్ణువర్ధనాచార్యులు శ్రీస్వామి వారికి ప్రసాద నివేదన చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనేకమంది భక్తజనం శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులందరికి ప్రసాద నివేదన చేశారు. శ్రీస్వామి వారి మండపంలో చిన్నారుల కోలాటాలు, నృత్యప్రదర్శన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం కార్యనిర్వనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో జరగగా దేవస్థాన ఏఈవోలు ఏ.శ్రావణ్‌కుమార్, భవాని రామకృష్ణ, సూపరింటెండెంట్‌లు నిరంజన్, సాయిబాబా, సిబ్బంది శ్రీనివాస్‌లు పర్యవేక్షించారు.

## గుండెపోటుతో విద్యార్థి మృతి

*చర్ల ప్రభాతవార్త :*



చర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న జమ్ముల నర్సింహారావు(16) గురువారం రాత్రి ఇంట్లో నిద్రదిస్తున్న సమయంలో ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు. ఈ ఘటనపై తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం రోజువారి కార్యక్రమాలలో భాగంగా రాత్రి భోజనం చేసి పడుకున్నాడని, రాత్రి అకస్మికంగా గుండెనొప్పి వచ్చి మృతిచెందినట్లు మృతుడి తండ్రి జమ్ముల మురళీ తెలిపారు.

## పోటీ ప్రపంచంలో వార్త పత్రికకు ప్రత్యేక స్థానం

**- నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిస్కరించిన డీఎస్పీ**

*కొత్తగూడెం క్రైం, జనవరి 5 - ప్రభాతవార్త:*



ప్రస్తుత పోటీ ప్రపంచంలో వార్త దినపత్రికకు ప్రత్యేక స్థానం ఉందని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. వార్తల సేకరణలో అహర్నిశలు శ్రమిస్తున్న విలేఖరులను ఆయన అభినందించారు. ప్రజల కష్టాలు, సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికితీసి ప్రజలకు ప్రభుత్వానికి వారదిలా పత్రికలు పనిచేస్తున్నాయని అన్నారు. వార్త పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని, తాను కూడా వార్తాపత్రతి చదువుతానని అన్నారు. ఈ సందర్భంగా వార్తా పత్రిక యాజమాన్యానికి, విలేఖరులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ కరుణాకర్, 2టౌన్ సీఐ రమేష్‌కుమార్, త్రీటౌన్ సీఐ మురళి, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, వార్తా రిపోర్టర్లు విజయభాస్కర్, శేఖర్, భవానీ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

- క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చాతకొండ సర్పంచ్

వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను చాతకొండ సర్పంచ్ బదావత్ అనూష చేతుల మీదుగా శుక్రవారం తన నివాసంలో ఆవిష్కరించారు. వార్తా యాజమాన్యానికి, విలేఖరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, వారానత విలేఖరి విజయభాస్కర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు

*చుంచుపల్లి, జనవరి 5 - ప్రభాతవార్త:*

చుంచుపల్లి మండల ఎంపీపీ బదావత్‌శాంతి జన్మదిన వేడుకలను శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె ఛాంబర్‌లో నూతన సంవత్సర కేక్ కట్ చేయించారు. ఎంపీపీ దంపతులను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఏఈ నాగేందర్, ఎంపీడీవో మంగమ్మ, ఎంపీవో సత్యనారాయణ, మండల స్టాఫ్, సెక్రటరీ, టీఏలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యుత్ సిబ్బంది పని తీరు అమానుషం

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఏఈకి వినతి

*బోనకల్, జనవరి 05, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో చిన్న, సన్నకారు చిరు వ్యాపారులు, ఎస్సీ కాలనీ వాసులపై విద్యుత్ సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు అమానుషమని ఎస్సీ కాలనీ వాసులు, చిరు వ్యాపారులు శ్రీ దుర్గా పిక్చర్ ప్యాలెస్ సెంటర్‌లో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు, చిరువ్యాపారులు మాట్లాడుతూ సింగిల్ ఫేజ్ విద్యుత్





అంతరాయాల వల్ల గృహోపకరణాలు కాలిపోతున్నాయన్నారు. గతంలో పలుమార్లు విద్యుత్ సిబ్బంది, అధికారులకు తెలిపినా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. త్రీఫేజ్ విద్యుత్ సిబ్బంది, అధికారుల చేతివాటం ప్రదర్శించి నిధులను, సామాగ్రిని స్వాహా చేశారని విమర్శించారు. మరోపక్క చిరు వ్యాపారం, నిర్వహించుకునే వారికి విద్యుత్ కనెక్షన్ ఇస్తూ, వాటిని విద్యుత్ సిబ్బందే తిరిగి నిలిపివేస్తూ వేధింపువలకు గురి చేస్తున్నారని, విద్యుత్ మీటర్ల మంజూరులో వివక్ష చూపడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎస్సీ కాలనీ వాసులు, ఆర్ అండ్ రహదారుల వెంట చిరు వ్యాపారాలు చేసుకునే విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు పరిష్కరించాలని ఏఈ ఉమా మహేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతోటి వెంకటేశ్వర్లు, బండి వెంకటేశ్వర్లు, మోర్ల మహేశ్వరరావు, ఏటూరి పవన్, కోట గాంధీ, నారపోగు విజయ్, నారపోగు జాన్స్‌మాన్, తోటపల్లి స్వామి, సోమపొంగు తిరుపతిరావు, అంతోటి ఏసు, గంగుల గోపి, పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి



*పినపాక, జనవరి 05, ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుల తమ కుల ధ్రువీకరణ పనరతాలు సర్వీస్ నెంబర్‌తో పాటు ఆధార్ కార్డులను స్థానిక ఇ.బయ్యారంలో గల విద్యుత్ కార్యాలయంలో అందజేసినట్టయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విద్యుత్ శాఖ అందించే ప్రయెజనాలు పొందాలని విద్యుత్ శాఖ ఏఈ కావ్య కోరారు. ఈ సందర్భంగా ఏఈ కావ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులు అందరూ తమ కులధ్రువీకరణ జిరాక్స్ కాపీలను విద్యుత్ బిల్లుతో పాటు ఆధార్ కార్డును స్థానిక విద్యుత్ శాఖాధికారులకు, లైన్ ఇన్స్‌పెక్టర్, లైన్‌మెన్‌లకు కార్యాలయంలో లేదా ప్రజాపాలన కౌంటర్ వద్ద వెంటనే అందజేయాలని అన్నారు. వినియోగదారుని కుల ధ్రువీకరణ జిరాక్స్ కాపీలను విద్యుత్ శాఖకు ఇవ్వడం వలన ప్రభుత్వం వారు ఇచ్చే 0-101 విద్యుత్ యూనిట్లకు గాను విద్యుత్ బిల్లు సబ్సిడి పొందే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పారిశుధ్య పనులపై అశ్రద్ధ వహించరాదు

*పినపాక, జనవరి 05, ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో పంచాయతీల్లో పారిశుధ్యంపై కార్యదర్శులు అలసత్వం వహించరాదని, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. పంచాయతీల్లో పారిశుధ్య పనులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పాతరెడ్డి పాలెంలో శుక్రవారం జరిగిన గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ 23 పంచాయతీల్లో ప్రతి రోజు పారిశుధ్య పనులు నిరంతరం నిర్వహించాలన్నారు. పంచాయతీ సిబ్బంది చెత్త సేకరణ ప్రతిరోజు నిర్వహించాలన్నారు. మురుగునీటి గుంటల్లో బ్లీచింగ్ చల్లాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు, చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఎల్జిరెడ్డిపల్లి, చింతల బయ్యారం గ్రామాల్లో అంగన్ వాడీ కేంద్రాలను ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించారు.

## సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



*పినపాక, జనవరి 05, ప్రభాతవార్త*

జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆస్పత్రిలో జనవరి 6 నుంచి సదరం క్యాంపులు నిర్వహిస్తున్నందున మండల పరిధిలో అర్హులైన వారు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ సూచించారు. మండల పరిధిలోని ఉప్పాక పంచాయతీలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జనవరి 6, 17 తేదీల్లో శారీరక వైకల్యం, జనవరి 10. 30 తేదీల్లో కంటి శారీరక వైకల్యం, చెవిటి, మూగ వైకల్యం, జనవరి 24, 27 తేదీల్లో బుద్ధి మాంద్యం మానసిక అనారోగ్యంను వైద్యులు పరిశీలించి అర్హత కలిగిన వారికి ధ్రువ పత్రాలు అందజేయనున్నారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి, ఆరోగ్యసిబ్బంది అవగాహన కల్పించాలన్నారు.





ప్రజాపాలనలో ప్రజలు పాల్గొని దరఖాస్తులు అందజేయాలని ఎంపిపీ గుమ్మడి గాంధీ సూచించారు. ఉప్పాక పంచాయతీలో ఎంపిడిఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన శుక్రవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎవరికైనా దరఖాస్తుల విషయంలో సందేహాలు ఉన్నట్టయితే అధికారులను అడిగి తెలుసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం సుజాత, ఉప సర్పంచ్ గుంటుపల్లి రామారావు, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రెనాల్ట్ ఎపిఎం జ్యోతి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## యుటీఎఫ్ వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ



*ఎర్రుపాలెం,జనవరి 5, ప్రభాతవార్త :*

స్దానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీనవోలు నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల ఎఫ్ఎల్ఎన్ కోఆర్డినేటర్ బి మురళి మోహన్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... ఈ వాల్ క్యాలెండర్ ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం మండల అధ్యక్షులు బండారు నాగరాజు మాట్లాడుతూ..... ఈ క్యాలెండర్ పాఠశాల అకాడమిక్ ఇయర్‌కు, బోధనకు ఎగ్జామ్స్ టైం టేబుల్‌కు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు నీలం అజయ్‌కుమార్, ట్రెజరర్ లంక నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు బి రాజారావు, షాబిరాభేగం, టి రత్తమ్మ, జి శ్రీనివాస్, ఎం నాగేశ్వరరావు, డి మహేంద్రకుమార్, బి రమేష్‌బాబు, పి రాజేష్, టి వెంకటకృష్ణరావు, వై చలం, తశునిషా భేగం, ఆర్ సమత, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల ఉపాధ్యాయుల సస్పెన్షన్ ఎత్తివేయాలి



*బోనకల్, జనవరి 05, ప్రభాతవార్త*

మహాబూబ్‌నగర్ పట్టణంఒలని మైనార్టీ గురుకుల కళాశాలలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యకు ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తూ ఉన్నతాధికారులు ఐదుగురు ఉపాధ్యాయులు, ఒక సెక్యూర్టి గార్డును సస్పెండ్ చేయడం శోచనీయమని టిఎస్ యుటిఎఫ్ మండల నాయకులు అభిప్రాయపడ్డారు. శుక్రవారం జరిగిన సమావేశంలో మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ప్రీతం, రామకృష్ణ, బిసి గురుకుల విభాగం ప్రధాన కార్యదర్శి లివిన్‌స్టన్ జిల్లా కోశాధికారి రాంబాబులు డిమాండ్ చేశారు. మహాబూబ్ నగర్ పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న రామ్ రెడ్డి అనే విద్యార్థి కుటుంబ సమస్యలు, తల్లి అనారోగ్యంపై బెంగతో ఒకటో తేదీన తెల్లవారుజామున మూడు గంటలకు అందరూ నిద్రపోయిన తర్వాత తరగతి గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని మరణించినట్టు సిసి కెమెరా పుటేజీలో ఉన్నా అవి పరిణగనలోకి తీసుకోకుండా సవగ్ర విచారణ జరపకుండా పబ్లిక్ అటెన్షన్‌ను మళ్లించేందుకే ఉపాధ్యాయులను బలి చేశారని అన్నారు. విద్యా బోధన చేయాల్సిన ఉపాధ్యాయులు వాచ్‌మెన్, సెక్యూరిటీ గార్డు డ్యూటీలను నిర్వహించాల్సిన పరిస్థితి దాపురించిందని, ఉన్నతాధికారులు ఉపాధ్యాయులకు సంబంధం లేని అంశాలకు ఉపాధ్యాయులను బాధ్యులను చేసి బలి చేయడం సరైంది కాదన్నారు. అన్ని గురుకుల పాఠశాలలకు కేర్ టేకర్లను, వార్డెన్లలను, సైకాలజిస్టులను ఇతర సిబ్బందిని నియమించి గురుకుల ఉపాధ్యాయులపై ఉన్న బోధనేతర పని భారాన్ని, మానసిక ఒత్తిళ్లను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై విధించిన సస్పెన్షన్‌పై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఎత్తివేయాలని, లేనిచో టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.

## ఇన్‌ట్సోలో శ్రీచైతన్య విద్యార్థుల విజయదుందుభి

*మహబూబాబాద్‌రూరల్,జనవరి5,ప్రభాతవార్త*

మున్సిపాలిటి పరిధిలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు గత నవంబర్ నెలలో జరిగిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ లెవల్-1 పరీక్షలో పొల్గొన్న 251మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాదించి విజయదుందుబి మోగించని స్కూల్ ప్రిన్సిపల్ మధు తెలిపారు.




## జాయ్ స్మైల్ ఫౌండేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

- కూతురి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, వృద్ధులకు రగ్గులు పంపిణీ
- హాజరైన వివిధ సంఘాల పాస్టర్లు

చండ్రుగొండ, జనవరి 5 - ప్రభాతవార్త: కూతురు పుట్టింది... అంటే తండ్రి గుండెలపై భారం మొదలైందని అంటూ కూతుర్ని కన్నావు అంటూ భార్యను సైతం వదిలించుకుంటున్న భర్తలు ఎందరో ఉన్నారు... అది అవకాశం లేని వారు గర్భంలో ఉన్న దశలోనే ఆడపిల్ల అని తెలిస్తే భూమీ మీద పడక ముందే హత్య చేస్తున్న ఈ రోజుల్లో తండ్రి కన్న కూతురి జ్ఞాపకార్థంగా ఏకంగా ఆ అమ్మాయి చిరునవ్వు గుర్తుకు ఉండేలా జాయ్ స్మైల్ అనే పేరుతో ఫౌండేషన్ ప్రారంభించి తద్వారా తన కూతురిని ఎప్పుడు గుర్తు పెట్టుకునే విధంగా మండలంలో మొట్టమొదటి సారిగా ఫౌండేషన్ ప్రారంభించిన పాస్టర్ కుంజా రామకృష్ణ (జాడ్సన్)ను అందరూ అభినందించాల్సిందే. వినోదం కోసం ఓ సినిమాలో హీరో తన కూతురు మరణిస్తే తన కూతురు జ్ఞాపకార్థంగా అక్షయ ఫౌండేషన్ ప్రారంభించి పేద పిల్లలకు వైద్యం అందిస్తూ ఆదుకుంటున్నా రీతిలో సినిమా తీస్తే అది నిజ జీవితంలో చేయాలంటే చాలా కష్టం అలాంటి కష్టాన్ని సైతం లెక్క చేయకుండా




చండ్రుగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన ఓ గిరిజన కుటుంబం కుంజా రామకృష్ణ తన భార్య కృష్ణవేణి, తన కూతురి జ్ఞాపకార్థంగా జాయ్‌స్మైల్ ఫౌండేషన్‌ను శుక్రవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతులు మీదుగా ఫౌండేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె, జాడ్సన్‌లు మాట్లాడుతూ... గత ఏడాది 5.1.2023న జడ్సన్ తన ఒక్కగానొక్క తొమ్మిది నెలల కూతురు ప్రమాదశాత్తు ఇంటి ముందు ఉన్న నీటి తొట్టెలో పడి మరణించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ సమయంలో జడ్సన్ కుటుంబాన్ని ఓదార్చుతున్న సమయంలో తన కూతురుపై చూపిన ప్రేమను చూసి తన కూతురు పేరుపై ఫౌండేషన్ తద్వారా తమ చిట్టి తల్లిని చూసుకోవాల్సిందిగా చర్చించిన విధంగానే తన కూతురు చనిపోయి సరిగ్గానగ ఏడాది నాటికి తన కూతురి పేరుపై జడ్సన్ కుటుంబ సభ్యులు ఫౌండేషన్ ప్రారంభించారు. ఎన్ని డబ్బులు ఉన్నా సహాయం చేసే గుణం అందరికీ ఉండదు... అలాంటిది ఈ గిరి పుత్రుడికి ఉండటం, చూస్తే ఆయన నమ్ముకున్న దేవుడు ఎంత గొప్పవాడు చెప్పనక్కర్లేదు అంటూ ఇప్పుడికే పాప జ్ఞాపకార్థ కూడిక సందర్భంగా వారి బంధువులకు స్నేహితులకు పాప గుర్తుగా పూల మొక్కలతో పాటు పండ్ల మొక్కలను అందజేశారు. అదే గ్రామంలో ఉన్న పేద పిల్లలకు ఉదయం టిఫిన్‌తో పాటు ఉచిత వైద్యం అందిస్తున్నారు. అదే సేవా దృక్పదంతో ఫౌండేషన్ ప్రారంభించిన రోజు నా జడ్సన్ అదే గ్రామంలో చదువుతున్న పాఠశాలలో ప్రస్తుత పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్ను, పెన్సిల్, డిక్షనరీలను ఎమ్మెల్యే జారె , సీడీపీవో నిర్మలజ్యోతి, వివిధ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అంకిరెడ్డి కృష్ణారెడ్డి, పాస్టర్లు కిరణ్‌పాల్, పాస్టర్ ఆర్‌ఆర్ రాజు, మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏసురత్నం, ప్రధాన కార్యదర్శి లాజరస్, పాస్టర్లు ఆంథోనీ, పేంరాజ్, సర్పంచ్ పద్దం వినోద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భోజ్యా నాయక్, రమణారావు, ఉప్పతల ఏడుకొండలు, శివప్రసాద్, దారం గోవిందరెడ్డి, బడుగు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ పార్టీ సమావేశాన్ని జయప్రదం చేయండి

పాల్వంచ, జనవరి 5 - ప్రభాతవార్త:



ఈ నెల 9వ తేదీన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన జరగబోయే ఖమ్మం పార్లమెంటరీ బీఆర్‌ఎస్ పార్టీ సమావేశానికి పాల్వంచ పట్టణ, మండల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నాయకులు కోరారు. బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కిలారు నాగేశ్వరరావు ఇంట్లో శుక్రవారం సన్నాహక సమావేశం జరిగింది. ఖమనమం పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని టీఆర్‌ఎస్ పార్టీ సత్తాను చాటాలని, అదే విధంగా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సైతం బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవడానికి పార్టీ శ్రేణులను సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మడి సరస్వతి, మహిపతి రామలింగం, కాంపెల్లి కనకేష్, కాల్వ ప్రకాష్‌రావు, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మీ మార్క్ చూపించారు

- అత్యున్నత పదవిని అదిరోహించాలి
- బదిలీపై వెళ్తున్న ఎస్పీని సన్మానించిన బీఎస్పీ నాయకులు

కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:




జిల్లా కేంద్రంలో సేవలు అందించిన ఎస్పీ వినీత్ తనదైన మార్కును చూపించారని బీఎస్పీ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ అభినందించారు. మాదాపూర్ డీసీపీగా బదిలీపై వెళ్తున్న ఆయనకు శుక్రవారం జిల్లా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. సామాన్య ప్రజలకు లాంటి ఇబ్బందులు కలగకుండా అనేక చోట్ల నిఘా నేత్రాలను ఏర్పాటు చేయడంలో జిల్లా ఎస్పీగా ప్రత్యేక దృష్టిని సారించారని అన్నారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించి వారు సన్మార్గంలో వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారని అన్నారు. భవిష్యత్తులో మీరు మరిన్ని అత్యున్నత పదవులు అదిరోహించాలని, ఉన్నతస్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పెండ్యాల

కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలను ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెండ్యాల విజయభాస్కర్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తిరుమల తిరుపతి ప్రసాదంతో పాటు నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను శాలువను అందజేశారు. నూతన సంవత్సరంలో మీకు మీ కుటుంబానికి అంతా మంచే జరగాలని విధి నిర్వహణలో మంచిపేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

## పండువలా ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు

- పేదలకు గ్యారెంటీ పథకాలు అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం/చుంచుపల్లి, ప్రభాతవార్త: పండుగ వాతావరణంలో ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు జరుగుతున్నాయని, ఈ సభలో గ్యారెంటీ పథకాల కోసం ధరఖాస్తు చేసుకుంటున్న ప్రజల నమ్మకానికి అనుగుణంగా పథకాలు అందజేస్తామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని



సాంబశివరావు అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని పంజాబ్‌గడ్డ 8వ వార్డు, చుంచుపల్లి మండలం విద్యానగర్ పంచాయతీలో జరిగిన సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందనే నమ్మకంతోనే ప్రజలు అధికారం అందించారని, ఆ నమ్మకానికి అనుగుణంగా ప్రజల నుంచి సేకరించిన ధరఖాస్తులను త్వరితగతిన డేటాబేస్‌లో పొందుపర్చి సర్వేను పూర్తి చేయాలని కోరారు. ఏ ఒక్క కుటుంబానికి అన్యాయం చేయవద్దని, ప్రతీ ధరఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించి పథకం అందేలా చొరవ తీసుకోవాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ప్రత్యేక అధికారి సులోచన, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో సత్యనారాయణ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ రఘు, సర్పంచ్ బానోత్ గోవిందు, 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య, ఈవో బాబురావు, సీఐ పెద్దన్నకుమార్, ఎస్సై ప్రవీణ్, గ్రామ పెద్దలు వాసిరెడ్డి మురళి, కృష్ణ, కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరాల్సిందే
- మీ నిర్లక్ష్య ఫలితం నాపై ఐదేళ్ల తర్వాత ఉంటుంది
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

చండ్రుగొండ, జనవరి 5 - ప్రభాతవార్త: విధుల నిర్వణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు కఠినంగానే ఉంటాయని, మీ నిర్లక్ష్య ఫలితం ఐదేళ్ల తర్వాత నాపై ఉంటుందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హెచ్చరికలు జారీ చేశారు. మండలంలోని దామరచర్ల గ్రామంలో ప్రజాపాలన గ్రామసభను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వచ్చిన ధరఖాస్తులు, ఇన్‌వార్డు



రిజిస్టర్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అర్హులందరికీ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అందాల్సిందేనని అన్నారు. కుంటి సాకులు చూపుతూ అర్హులకు పథకాలు అందకుండా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మీరు విధులు సక్రమంగా నిర్వహించ చని పక్షంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. పథకాల అమలు, నిర్వహణపై ఎప్పటి కప్పుడు సమీ క్షలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సంజీవ రావు, ఎంపీడీవో రేవతి, సీడీపీవో నిర్మలాజ్యోతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భోజ్యా నాయక్, కృష్ణారెడ్డి, నల్లమోతు రమణ, సొసైటీ ఛైర్మన్ చెవులు చందర్‌రావు, గాదె శివప్రసాద్, కొడుమూరి దయాకర్‌రావులు పాల్గొన్నారు.

# ఉప మార్కెట్‌ను శాశ్వత మార్కెట్‌గా ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

*జూలూరుపాడు, జనవరి 5 - ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన జూలూరుపాడులోని వ్యవసాయ మార్కెట్‌ను శాశ్వత మార్కెట్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతి పత్రం అందించారు. శాశ్వత మార్కెట్ ఏర్పాటుతో పాటు సరైన వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జాటోతన కృష్ణ, మండల కార్యదర్శి బానోత్ ధర్మ పాల్గొని వ్యవసాయ మార్కెట్‌లో 500 మంది హమాలీలు పనిచేస్తున్నారని, గత 15 నుంచి 20 సంవత్సరాలుగా నడుస్తున్న ఈ ప్రైవేట్ ఉప మార్కెట్‌లో మౌలిక వసతులు లేక రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, హమాఈలకు రక్షణ లేకుండా పోయిందని,



ప్రైవేట్ వ్యక్తుల దగ్గర భూమిని లీజుకు తీసుకొని మార్కెట్‌ను నడుపుతున్నారని, ప్రభుత్వ భూమి 11 ఎకరాలు మార్కెట్ కోసం కేటాయించినా నేటికి నిర్మాణం చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో లింగాల వీరభద్రం, తాటి నరసింహారావు, జవహర్‌లాల్, వీరు, బాబురావు, నరసింహారావులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలను సందర్శించిన జెడ్పీచైర్మన్

*చుంచుపల్లి, జనవరి 5 - ప్రభాతవార్త:*



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెనగడప, విద్యానగర్ పంచాయతీలలో నిర్వహించిన అభయహస్తం గ్రామసభను జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు సందర్శించారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ధరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కానయంపు వద్ద వచ్చిన కాలనీ వాసులకు తెలిపారు. జెడ్పీ సీఈవో విద్యాలత, సర్పంచ్ కళావతి, ఎంపీటీసీ అచ్చా నాగమణి, ఉప సర్పంచ్ కట్ట సంతోష్‌రావు, స్పెసల్ ఆఫీసర్ సులోచనరాణి, మండల వ్యవసాయ అధికారిణి రాజేశ్వరి, ఇరిగేషన్ ఏఈ రాధిక, ఈజీఎస్ ఏపీవో రఘుపతి, పంచాయతీ కార్యదర్శి హనుమంతు పాల్గొన్నారు.

## కొవ్వూరు రైల్వేలైన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో మంత్రికి వినతి



*కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:*

గత 30 సంవత్సరాల నుంచి కొవ్వూరు రైల్వే లైన్ సాధించేందుకు కృషి చేస్తున్న కొదమసింహం పాండురంగాచార్యులును రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా సన్మానించారు. మరలా పోరాటం మొదలుపెట్టి సత్తుపల్లి మటుకు పూర్తి అయిన రైల్వేలైన్ కొవ్వూరు దాకా పొడిగించేందుకు అప్‌టు అశ్వారావుపేట ల్యాండ్ ఎక్కువ పెట్టాలని అందుకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను వేరువేరుగా కలవడానికి నిశ్చయించుకొని శుక్రవారం ఖమ్మం నియోజకవర్గం సూర్యాతండఆలో మంత్రి తుమ్మలను వారు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆయనను సన్మానించారు. తప్పక కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాటోత్ కృష్ణ, బానోత్ ధర్మ, మూడ్ విజయ్, కల్లూరు కృష్ణ పాల్గొన్నారు.

## ప్రతీ ధరఖాస్తును అధికారులు సమగ్రంగా పరిశీలన చేయాలి

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

*పాల్వంచ, జనవరి 5 - ప్రభాతవార్త:*



ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలలో ప్రజలు ఇచ్చే ప్రతీ ధరఖాస్తును అధికారులు సమగ్రంగా పరిశీలన చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ మండల పరిధిలోని తోగ్గూడెం, లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సదస్సులను కొత్వాల సందర్శించారు. ప్రజల నుంచి వచ్చిన ఆరు గ్యారెంటీల ధరఖాస్తులను స్వీకరించారు. అధికారులు అభయహస్తం, 6 గ్యారెంటీ పథకాలను ప్రజలందరికీ వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌వో నాగరాజు, ఎంపీడీవో అప్పారావు, సర్పంచ్‌లు బదావత్ శాంతి, భూక్యా విజయ్, ఉప సర్పంచ్ శేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలె జానకీరెడ్డి, మండల కాంగ్రెస్ అద్యక్షుడు కొండం వెంకన్న, బత్తుల వెంకటేశ్వర్లు, బద్ది కిషోర్, బాలినేని నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ అంటూ వృద్ధ మహిళతో ఎమ్మెల్యే మాటా మంతి

*చంద్రుగొండ, జనవరి 5 - ప్రభాతవార్త:*

దామరచర్ల గ్రామసభకు వచ్చి ధరఖాస్తు తీసుకున్న వృద్ధ మహిళ అచ్చెన మంగమ్మతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాటమంతి సాగింది. నీవు దేనికి ధరఖాసునత చేసుకున్నావు.. మీ ఇంట్లో పింఛన్ వస్తుందా... ధరఖాస్తు ఫారం ఎవరు ఇచ్చారు. ధరఖాస్తు ఫారంకు దాన్ని పూర్తి చేసేందుకు ఎంత డబ్బులు తీసుకున్నారా అంటూ ఆ వృద్ధురాలితో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆమె సమాధానాలతో సంతృప్తి చెందిన ఎమ్మెల్యే అధికారులను అభినందించారు. ఇదే పనితీరు కొనసాగించాలని అదికారులను సూచించారు. బెండాలపాడు, వెంకటియాతండా, అన్నారంతండాల్లో ఎమ్మెల్యే పర్యటన సాగింది. ఈ కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఎంపీడీవో రేవతి, సీడీపీవో నిర్మలాజ్యోతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భోజ్యా నాయక్, కృష్ణారెడ్డి, నల్లమోతు రమణ, సొసైటీ చైర్మన్ చెవలు చందర్‌రావు, గాదె శివప్రసాద్, కొదుమూరి దయాకర్‌రావులు పాల్గొన్నారు.






## ఉద్యమకారులను ఆదుకోవాలి

*చంద్రుగొండ, జనవరి 5 - ప్రభాతవార్త:*



స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింటక్ష యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం చంద్రుగొండ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన ఉద్యమకారుల సేమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. తొలుత మండల ప్రత్యేక అధికారి సంజీవరావుకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. డిమాండ్లను ప్రభుత్వ ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ... స్వరాష్ట్ర ఉద్యమంలో ఏండ్ల పాటు పోరాటాలు చేసిన ఉద్యమకారులను అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. అన్ని సంక్షేమ పథకాలు వర్తించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తాటి లింగయ్య, ఎస్‌కే జాఫర్, గుగులోత్ రమేష్, ఆకుల శ్రీనివాసరావు, తేజవత్ భీముడు, రమేష్, సుంకర రామారావు, అంచ కృష్ణ, యాకయ్య, రాజా, ముస్తఫా, దుంప అర్జున తదితరులు పాల్గొన్నారు.

## పాత పాల్వంచలో అయోధ్య అక్షింతలతో శోభాయాత్ర

*పాల్వంచ, జనవరి 5 - ప్రభాతవార్త:*



అయోధ్య నుంచి వచ్చిన శ్రీ రామ అక్షింతలతో పాత పాల్వంచలో శోభాయాత్ర నిర్వహించారు. శుక్రవారం గడియకట్ట మైసమ్మ తల్లి దేవాలయంలో అక్షింతలకు పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు. అయోధ్య రామాలయ విగ్రహ నమూనా, ప్రతిష్ట ఆహ్వాన పత్రికను ఇంటింటికీ అందజేశారు. అక్షింతల పంపిణీ, ప్రత్యేక పూజల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసరావు, ఆయన సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మసనం శరత్, కోసూరి కిరణ్ కుమార్, గడదాసు వెంకట్, రౌతు మల్లేష్, చల్లపల్లి ప్రసాద్, చావా సామ్రాజ్యం, సీతమ్మ, గడదాసు విజయలక్ష్మీ, రాఘవమ్మ, వెంకటలక్ష్మీలు పాల్గొన్నారు.

## సీతారామాలయంలో సామూహిక కుంకుమార్చన

*పాల్వంచ, జనవరి 5 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని దశావతారం గల శ్రీ సీతారామాలయంలో వేద పండితులు గోపాలాచార్యులు ఆధ్వర్యంలో తిరుప్పావై చదివి లక్ష్మీ అమ్మవారి సామూహిక కుంకుమార్చన పూజలు, అష్టోత్తర పూజలు జరిగాయి. శ్రీ చిన్నజియర్ స్వామివారి శిష్యుడు శ్రీశ్రీఏ దేవనాథ జియర్ స్వామి వారి శిష్య బృందంతో సీతారామాలయంలో సూక్తులు, ప్రవచనాలు, భక్తులకు తెలియజేశారు. చలువాది ప్రకాష్, ఈవో రజీనకుమారి, పెండ్యాల రోజాలక్ష్మీ, కే. ఉమాసావిత్రి, రంగా శిరీష, వారణాసి ధనలక్ష్మీ, పసుమర్తి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# మట్టి దోపిడీ మొదలు

**అధికారం మాటున అక్రమాలు**

**రూ.వేల విలువైన చీకటి వ్యాపారం**

**తెల్లవార్లూ సాగిన లూఠీకాండ**

**అప్రమత్తం కాకుంటే ఎంఎల్ఎకి అప్రదిష్ట**



**దమ్మపేట/దమ్మపేట ఏజన్సీ: ప్రభాతవార్త**

ఓటరు వేలికి ఎన్నికల సంఘం వేసిన సిరా ఆరకముందే., అధికార పార్టీ పేరిట అప్పుడే కొందరు రెచ్చిపోతున్నారనే ఆరోపణలు దమ్మపేటని కమ్ముకుంటున్నాయి. నిర్మొహమాటంగా మాట్లాడాలంటే నూతన ఎంఎల్ఎ జారె ఆదినారాయణ ప్రతిష్ఠకి ఈ పర్యవసానం భంగం కలిగేలా తయారయింది. వాస్తవానికి బయటి సంఘటనల ప్రతీదాంతో ఆయనకు సంబంధం ఉండదుకానీ., మందలపల్లి ఎస్‌సి కాలనీకి ఆనుకుని ఉన్న ప్రదేశంలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుఝాము దాకా జరిగినట్లు చెబుతున్న అక్రమ మైనింగ్ వార్త దావాలనంలా వ్యాపించి అధికార పార్టీని చుట్టుముట్టింది. రెండు జెసిబిలు 40 ట్రాక్టర్లతో తెల్లవార్లూ "ఎర్రమట్టి-గ్రావెల్" రెంటినీ కలిపి కొందరు దోచేశారంటూ విస్తృత ప్రచారం జరుగుతున్నది. అధికార పార్టీ పేరు చెప్పుకుని కనీసం తహశీల్దార్‌ని సయితం ఖాతరు చేయలేదనేది ఓ సమాచారం. రూ.వేలాది రూపాయల చీకటి వ్యాపారానికి అడ్డూ అదుపూ లేకుండా పోయిందంటూ పట్టణంలో నొసలచిట్లింపులు. అధికారం వచ్చిందో లేదో చూశారా కాంగ్రెస్‌వాళ్ళ దౌర్జన్యాలూ.., అంటూ ఓడిపోయిన బిఆర్ఎస్ దీర్ఘాలు. మేం పాలించామంటే గడచిన ఐదేళ్లలో ఎప్పుడైనా ఇంత బరితెగించామా అనే "వాళ్ళ" ముక్తాయింపు. ఇలా చేస్తే ఈ అధికారం మూణ్ణాళ్ళ ముచ్చటేలే అని లోలోన తృప్తిపడే కాంగ్రెస్ వ్యతిరేకులు., ఇలాంటివన్నీ అధికారపార్టీ భరించాలి మరి. అక్కడ అక్రమ మైనింగ్ జరిగింది నిజం. తహశీల్దార్ కి ఫిర్యాదులు వెళ్ళినా రాత్రంతా యదేచ్ఛగా తవ్వకాలు సాగాయంటేనే., రెవెన్యూని ఖాతరు చేయలేదని తేలిపోతున్నది. ఈ పరిస్థితుల్లో ఇది అధికార తలబిరుసని ఎవరన్నా నిందించినా పడాల్సిందే కదా. గ్రావెల్--ఎర్రమట్టి అనేవి ప్రజలకు అవసరమే. కాదనలేం. అయితే అందుకు విధానాలున్నాయనే విషయాన్ని ప్రత్యేకంగా ఎవరికీ చెప్పక్కర్లేదు. రూల్స్ అందరికీ తెలిసినవే. కానీ అవేమీ మాకవసరంలేదనుకుని ప్రవర్తిస్తేనే ఇలాంటి సమస్యలొస్తాయి. ఈ సందర్భంగా మరో ప్రధాన విషయాన్ని కూడా ప్రభాతవార్త ఎంఎల్ఎ ముందుంచడం జరుగుతున్నది. అదేమంటే దమ్మపేట మండలంలో కొన్ని శక్తులు అప్పుడే ఓముఠా., ప్రభుత్వ పాలనాంగాలను ఒక పథకం ప్రకారం గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నాలు మొదలెట్టిందట. పట్టాదారు పాస్ పుస్తకాలిప్పిస్తామని, రెవెన్యూలో ఏది కావాలన్నా తమనే సంప్రదించమని హుకుం జారీ చేసున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో నిజమెంతో అప్పుడే చెప్పలేంగానీ, ప్రతిపక్ష పార్టీలోని ఉద్దండులు ఈ ప్రచారం మొదలెట్టేశారు. నిజం కాకపోతే ఇబ్బంది లేదు. కానీ ఇలాంటివేమైనా జడలువిప్పి నాట్యం చేస్తే అంతా అప్రదిష్టపాలైపోతారు తస్మాత్ జాగ్రత్త.

**అక్రమ మైనింగ్ నిజమే విచారణ చేస్తున్నాం : తహశీల్దార్**

ఈ పర్యవసానం పై దమ్మపేట తహశీల్దార్ ముజాహిద్దీన్ ఫోన్‌లో స్పందించారు. మందలపల్లి ఎస్‌సి కాలనీకి ఆనుకుని మైనింగ్ జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, లోతుగా విచారణ జరుపుతున్నామని మాత్రం ఆయన పేర్కొన్నారు. చూద్దాం ఏం జరుగుతుందో. ముందు ముందు పరిస్థితులు ఎలా ఉంటాయో.



## ప్రజా సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

**-ప్రజలు మెచ్చేలా ప్రభుత్వ ప్రజాపాలన**

**-మణుగూరు మండలం ప్రజా పాలనలో పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి5 ః**

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందజేయడమే ధ్యేయమని, ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయ జరుగుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలలోని సమితిసింగారం, కూనవరం గ్రామ పంచాయతీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం 6 గ్యారంటీ పథకాల అమలులో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నిరుపేదల ఇంటి వద్దకే ప్రభుత్వ ఫలాలు అని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా అధికారులు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. ప్రతి పథకాన్ని నిరుపేదలకు అందించే విధంగా ప్రజాపాలనను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 6 వరకు ప్రజాపాలనలో భాగంగా గ్రామ సభల్లో 6 గ్యారంటీలు అమలుకు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు మేచ్చే విధంగా ప్రజాపాలన కార్యక్రమం ధరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణ విషయంలో ఎవరైనా ప్రైవేట్ వ్యక్తులు, అధికారులు డబ్బులు వసూళ్ల చేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. తొలుత ఆయా గ్రామ పంచాయతీలోని ప్రజలు ఎమ్మెల్యే పాయంకు ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజులలో ఆరు గ్యారంటీలు అమలు

**కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీచేసిన ఎమ్మెల్యే పాయం**

**అశ్వాపురం, జనవరి05, ప్రభాతవార్త.**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే రెండు గ్యారంటీలు అమలవుతున్నాయని మహాలక్ష్మి పథకం ఈ నెలలో ప్రారంభిస్తామని మిగిలిన మూడు హామీలు నిర్ణీత గడువులోగా ప్రారంభిస్తామని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శుక్రవారం అశ్వాపురం బస్టాండు ప్రాంగణంలో సర్పంచ్ బానోత్ శారద అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణంతో వేలాదిమంది మహిళలు ప్రయాణిస్తూ తమ కుటుంబసభ్యులను బంధువులను కలుస్తూ పథకం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారని, 10లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్య శ్రీతో పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించామని తెలిపారు. లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ప్రజాపాలనలో లబ్దిదారుల నుండి 1700దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా చందూలాల్ ఎంపీపీ ముత్తినేని సుజాత వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం స్థానిక ఎంపీటీసీ తుళ్ళూరి గంగాభవాని మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్ ప్రజాప్రతినిధులు తహశీల్దార్ స్వర్ణలత ఎంపీడీఓ వరప్రసాద్ ఎంపీఓ శ్రీనివాస్ టీమ్ లీడర్ పీర్‌ఏఈ చక్రధరాచారి పంచాయతీ కార్యదర్శి కృష్ణ చైతన్య వివిధ పంచాయతీల కార్యదర్శులు ప్రజలు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా స్థాయిలో నవోదయ మోడల్ పరీక్ష

**సారపాక, ప్రభాతవార్త:**



గత 18 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నవోదయలో సీట్లు సాధిస్తున్న బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం జనవరి 20వ తేదీన జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష వ్రాయబోవు విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించుటకు ఈ నవోదయ మోడల్ పరీక్షను సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారు ఈనెల 7 ఆదివారం ఉదయం 9:30 గంటలకు బ్రిలియంట్ స్కూల్ నందు నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ నవదోయ కోచింగ్ చైర్మన్ బిఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మెంటల్ ఎబిలిటీ, మాథ్స్, లాంగ్వేజ్‌పై ఈ మోడల్ పరీక్ష ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రైవేట్, గవర్నమెంట్ స్కూల్‌లలో 5వ తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని బిఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. నవదోయ మోడల్ పరీక్ష వ్రాయబోవు విద్యార్థులు ఒక్కరోజు ముందుగా తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసుకోగలరని, పూర్తి వివరాలకు 9866283566, 7675040619 నెంబర్లకు ఫోన్ ద్వారా సంప్రదించగలరని తెలిపారు.

## కార్పోరేట్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్‌లో మెగా రక్తదాన శిబిరం



**కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:**

కార్పోరేట్ ఏరియా సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్‌లో శుక్రవారం సింగరేణి సీఎండీ బలరాం ఆదేశాల మేరకు తలసేమియా వ్యాధి పిల్లల కోసం కార్పోరేట్ ఎస్‌అండ్‌పీసీ విభాగం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. విశిష్ట అతిథిగా జీఎం సెక్యూరిటీ బీఆర్ దీక్షితులు, ముఖ్య అతిథులుగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ సుజాత హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అన్ని దానముల కన్నా రక్తదానం గొప్పదని, నూతన సంవత్సరంలో ఈ కార్యక్రమం చేపట్టడం చాలా శుభపరిణామం అని, సామాజిక సేవలో భాగంగా రకనతదానం చేయడం చాలా సంతోషకరమైన విషయం అని, అది ప్రాణాపాయంతో సమానం అని, ఈ రోజు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ అభినందనలు తెలిపారు. 40 మంది సెక్యూరిటీ సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం దాతలకు ఎస్‌వోటు జీఎం సెక్యూరిటీ వేణుమాధవ్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ రమణమూర్తి, ఐఎన్‌టీయూసీ నాయకులు సోమిరెడ్డి, జేబీ మోహన్, నిర్వాహకులు, జూనియర్ ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ, ఎన్‌వీ రమణ, జమేదార్లు, సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# ఖమ్మంలో అట్టహాసంగా ప్రశాంతి సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్ ప్రారంభం

**మంత్రి తుమ్మల చేతుల మీదుగా హాస్పిటల్ ప్రారంభం**

**తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు**

**హాస్పిటల్ చైర్మన్ డా॥ భరత్ బాబు**



ఖమ్మం,జనవరి 5, ప్రభాతవార్త ః ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, హైదరాబాద్, విజయవాడలో ఉన్న కార్పొరేట్ వైద్యానికి దీటుగా ఖమ్మం నగరంలోని ప్రశాంతి హాస్పిటల్‌లో పేద మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మ నాగేశ్వరరావు ఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్‌లో ప్రశాంతి సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్ నూతన భవనంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంతి హాస్పటల్ సేవలను మంత్రి తుమ్మల కొనియాడారు. అన్ని విభాగాలకు సంబంధించి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాల కావాలన్నా అందిస్తామన్నారు. అనంతరం ప్రశాంతి హాస్పిటల్ చైర్మన్ భరత్‌బాబు మాట్లాడుతూ.... 10ఏళ్ళుగా కార్పొరేట్‌కి ధీటుగానే వైద్యం అందించామని, కరోనా లాంటి సమయంలోనూ ప్రాణాలను పణంగా పెట్టి అనేక మందికి ప్రాణాలను కాపాడమని తెలిపారు. గతంలో ఖమ్మంలో కిటికీలు కేరుంటే హైదరాబాద్ లేక విజయవాడ ఆస్పత్రికి రోగులు తీసుకొని వెళ్ళే మార్గమధ్యంలోనే వైద్యం అందక అనేక మంది మృతి చెందినటువంటి సంఘటనలు చూసి ఖమ్మంలోనూ ప్రశాంతి హాస్పిటల్‌లో వైద్యం అందించాలని నిర్ణయించుకున్నాం. అందుకే రోగుల ప్రాణాలను కాపాడేందుకు శక్తివంచన లేకుండా తక్కువ ఖర్చుతో పేద మధ్య తరగతి కుటుంబాలను ఆదుకుంటూ వారికి అండగా పేరుపేరునా ధన్యవాదాలు భవిష్యత్తులో కూడా ఇలాగే అండగా నిలవాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఖమ్మం మేయర్ నీరజ, కార్పొరేటర్ కమర్తపు మురళి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వడ్డెబోయిన నర్సింహారావు, సాధు రమేష్‌రెడ్డి, ఐఎంఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డా॥ కంభంపాటి నారాయణరావు, డా॥ జగదీష్‌బాబు, ప్రశాంతి హాస్పిట్ ఇన్‌చార్జ్ మధు, ఆర్ఎంపీల సంఘం జిల్లా నాయకులు ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు ఆస్పత్రి యాజమాన్యం ప్రశాంతి హాస్పటల్ వైద్యులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంగయ్య



**- ఐఎన్‌టియుసి బాధ్యతలు అప్పగింత**

**- మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటికి కృతజ్ఞతలు**



ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 05: ఖమ్మం నగర ఐఎన్‌టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొంగరి సంగయ్యను నియమిస్తు శుక్రవారం జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు అధికారికంగా నియామక బాధ్యతలు అప్పగిస్తు ఉత్తర్వులు జారీచేశారు. సంజీవరెడ్డి భవన్‌లో జరిగిన ఐఎన్‌టియుసి, ఆర్ అండ్ ఎసీ వర్కర్ల యూనియన్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక ేచేశారు. గత మూడు దశాబ్దాలుగా ప్రయివేటు రిఫ్రిజరేషన్, ఎసీ యూనియన్ తరపున వర్కర్ల సమస్యలపై పోరాడుతున్న సంగయ్య మాట్లా డుతూ ఐఎన్‌టియూసీ బలోపే తానికి కృషి చేస్తామన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా, రాష్ట్ర అధ్యక్షలకు అడుగు జాడల్లో ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీయం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వ రరావు, పొంగులేటి శ్రీనివా సరెడ్డి, డిసీసీ అధ్యక్షులు పువ్వా ళ్ళ దుర్గా ప్రసాద్‌కు కృతజ్ఞలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఐఎన్ టియూసీ ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షుడు నారాల నరేష్‌నాయుడు, జిల్లా ఆర్ అండ్ ఎసీ వర్కర్ల యూనియన్ అధ్యక్షులు అద్దంకి హరిబాబు, యూనియన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం బెల్ట్ షాపులను వెంటనే రద్దు చేయాలి

**-పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.శిరోమణి**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ప్రజలను తాగుబోతులను చేస్తూ కుటుంబాలను సర్వనాశనం చేస్తున్న మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులను తక్షణమే రద్దు చేయాలని, లేని యెడల ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటామని ప్రగతిశీల మహిళా సంఘ(పీఓడబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.శిరోమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీఓడబ్ల్యూ ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం ఎన్ఎస్‌పి క్యాంపు లోని రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు గోకినపల్లి లలిత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిహెచ్.శిరోమణి ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగిస్తూ, మద్యం రాష్ట్రంలో ఏరులై పారుతుందని, యువకులు నుండి పెద్ద వయసు వారి వరకు మద్యం సేవించి అన్ని రకాలుగా కుటుంబాలలో గొడవలు పడి ఇబ్బందులు పాలవుతున్నా రని, దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆమె విమర్శించారు. గత ప్రభుత్వం ఆదాయాన్ని రాబట్టుకోవడానికి మద్యం దుకాణాలను టెండర్లను విచ్చలవిడిగా పెంచి ప్రజలను నష్టాలు పాలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు జరిగి విద్యార్థులు, యువకులు చెడిపోతున్నారని, చదువు మానుకుం టున్నరని, అనారోగ్యాల పాలవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కనుక గంజా యి అమ్మకాలు చేసే వారిని దళారులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చచేశారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలను పకడ్బందిగా అమలు చేసి పేద వాళ్ళకు మధ్య తరగతి వర్గాలకు ప్రజలకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల మంగుతాయి, జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభరాణి, గోకినేపల్లి సరోజిని, గుడిచుట్టూ వసుమతి, గంట వెం కట నరసమ్మ, పరిమళ, ఇస్లావత్ స్వాతి, బందెల లలిత పాల్గొన్నారు.






# ఐటిడిఏకు సంబంధించిన పూర్తి వివరాలు తెలిసే విధంగా చార్టులు ఏర్పాటు చేయాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్ జైన్**

భద్రాచలం ప్రభాతవార్త: ఐటీడీఏ కార్యాలయానికి కొత్తగా వచ్చే గిరిజన ప్రజలకు, ఇతర ప్రజాప్రతినిధులకు కార్యాలయంలో ఎన్ని శాఖలు ఉన్నవి, ఎక్కడెక్కడ ఉన్నవి పూర్తిస్థాయి సమాచారం తెలిసే విధంగా చార్టులు ఏర్పాటు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పత్రిక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలోని నూతనంగా నిర్మించిన సమావేశ మందిరంను మొదలుకొని రెండో అంతస్తులోని విభాగాలను కింది విభాగాలను పూర్తిస్థాయిలో తిరిగి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల కుటుంబాలను ఆర్థిక అభివృద్ధి దిశగా తీసుకొని వెళ్లడానికి సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలను నెలకొల్పడం జరిగిందని అన్నారు. కార్యాలయానికి వచ్చే గిరిజనులకు వారికి అవసరమైన శాఖ ఎక్కడ ఉన్నది, తెలుసుకోవాలంటే శాఖల వారీగా ఇంగ్లీష్ ఆల్ఫాబెట్ ప్రకారము, సీరయల్ నెంబర్ ప్రకారము మార్కింగ్ ఏర్పాటు చేయాలని, దానికి సంబంధించిన బోర్డు కార్యాలయం ఎదురుగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. అలాగే ఆ కార్యాలయం శాఖలకు వెళ్లడానికి బాణాల గుర్తులు వేయించాలని, ప్రతి కార్యాలయం గదులు శుభ్రంగా ఉంచుకోవాలని, పనికిరాని సామానులు ఏమైనా ఉంటే పది రోజులలో పూర్తిస్థాయిలో తొలగించాలని, ప్రతి కార్యాలయం గదులు చూపరులకు కనువిందు చేసేలా అందంగా తీర్చిదిద్దాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ప్రతి కార్యాలయానికి సంబంధించిన నెంబర్‌లు ఇంగ్లీష్ ఆల్ఫాబెట్స్ ఈరోజే ప్రతి శాఖకు వేయించాలని డిఈ మరీష్‌కు ఆదేశించారు. ఐటీడీఏ కార్యాలయం పైన కన్స్ట్రక్షన్ అవుతున్న హాలును త్వరగా పూర్తిచేసి ఏదైనా కార్యాలయంలోని విభాగాల కొరకు ఉపయోగించుకోవడానికి వీలు కుదురుతుందని, అందకు త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని ఈఈకు ఆదేశించారు. పనికిరాని స్క్రాప్ 10 రోజులలో పూర్తిస్థాయిలో తొలగించే విధంగా సంబంధిత అధికారులు వారి వారి విభాగాలలో పనికి వచ్చే ఫైల్స్ అని ఒకవైపు. పనికిరానివన్నీ జాబితా తయారుచేసి త్వరగా తీసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ఓ సురేష్ బాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, హెచ్ఎన్టిసి అశోక్ కుమార్, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, టీఏ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించిన కాంగ్రెస్ మహిళా నాయకురాళ్ళు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ గ్రామంలో ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల ధరఖాస్తుల కేంద్రాన్ని మహిళా కాంగ్రెస్ నాయకురాలు సందర్శించడం జరిగింది. గ్యారెంటీలకు సంబంధించి అధికారులతో మాట్లాడి ప్రజలకు ఏమన్నా సందేహాలు ఉంటే వాటిని సరి చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, జిల్లా మహిళా కార్యదర్శి బోడ దివ్య, బూర్గంపహాడ్ మండల మహిళా అధ్యక్షురాలు భూక్యా సుగుణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## సింగరేణి క్యాలండర్ ఆవిష్కరణ


మణుగూరు, ప్రభాతవార్త, జనవరి5:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చేతుల మీదుగా సింగరేణి 2024 నూతన సంవత్సర క్యాలండర్‌ను ఏరియా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరాం ఆధ్వర్యంలో సింగరేణీయులకు ప్రేరణ కలిగేలా నూతనోత్సాహం నింపేలా కొత్త క్యాలండర్ రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు వి. కృష్ణయ్య, యం. నర్సిరెడ్డి, లక్ష్మీపతిగౌడ్.టీ, కే. వెంకట్రావు, సలగల రమేష్, వీరభద్రుడు, మధునాయక్, సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం అభినందనీయం

### -మణుగూరు మండల తెలంగాణ ఉద్యమ కారులు వలసాల వెంకటరామారావు




మణుగూరు, ప్రభాతవార్త, జనవరి5 :

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమ కారులను గుర్తించి 250 గజాల ఇంటి స్థలం కేటాయిస్తామని మ్యానిఫెస్టోలో పెట్టడం అభినందనీయమని, మణుగూరు మండల తెలంగాణ ఉద్యమ కారులు వలసాల వెంకటరామారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారులతో కలిసి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు ఉద్యమ పార్టీగా చెప్పుకునే బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఉద్యమ కారులను గుర్తించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. నేడుతెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఉద్యమ కారులను గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా అవకాశాలు కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుస్సా సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ పోయకుండా ఇబ్బందిపెడుతున్నారు

### -మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. జాన్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి5 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా అధికారులు కార్మికులకు పెట్రోల్ పోయకుండా ఇబ్బందులు పెడుతున్నారని, ప్రతి కార్మికునికి 20 లీటర్ల నుంచి 40 లీటర్లకు పెంచాలని ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. జాన్ అన్నారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. ప్రధాన చెక్ పోస్ట్‌లో ఏసీ సౌకర్యం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏరియా ఆస్పత్రిలో టిఫిన్ సౌకర్య కల్పించాలన్నారు. అండర్ బ్రిడ్జి వద్ద డేంజర్ జోన్‌గా ఉందని అక్కడ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఏరియాలో పనిచేస్తున్న యాక్టింగ్ కార్మికులకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. అన్ని సమస్యలపైన ఏరియా జీఎం వెంటనే స్పందించి పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారమే ఐఎన్‌టీయూసీ ప్రధాన ధ్యేయమని ఆయన తెలిపారు.

## దానధర్మ ట్రస్టు దుప్పట్ల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 5 :



మండలంలోని కట్టుమల్లారం గ్రామంలో శుక్రవారం దానధర్మ ట్రస్టు చైర్మన్ గంటా రాధ ఆధ్వర్యంలో దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో దుప్పట్లు పంపిణీ చేసినట్లు తనకు సహకరించిన దాతలకు, ట్రస్టు సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అడవుల్లోని వలస ఆదివాసి గ్రామాలకు దుప్పట్లు నెత్తిన పెట్టుకుని నడిచి వెళ్లి వలస ఆదివాసీలకు దుప్పట్లు అందజేయడం జరిగిందన్నారు. ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనసన్మానం

అశ్వాపురం,జనవరి05,ప్రభాతవార్త.



మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయు లుగా విధులు నిర్వర్తించి భద్రాచలం లలోని నన్నపనేని స్కూల్‌కు వెళ్ళిన రామును అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్ళిన ప్రశాంతికుమారిని శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు గోపీ వరప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థుల మనసులో చిరస్థాయిగా వుండే ఉపాధ్యాయులు బదిలీపై వెళ్ళడం బాధాకరమని ఉద్యోగరీత్యా అనివార్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ కమిటీ కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న ఉపాధ్యాయులు వీరయ్య విజయభాస్కర్ జయప్రద మురళి వెంకటరెడ్డి అనూరాధ మాధవి విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా దానూరి అబ్బయ్య వర్ధంతి

అశ్వాపురం,జనవరి05,ప్రభాతవార్త.

మల్లెలమడుగు ప్రథమ సర్పంచ్ దానూరి అబ్బయ్య 25వ వర్ధంతిని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మల్లెలమడుగు పంచాయతీ పరిధిలోని మణుగూరు కొత్తగూడెం ప్రధాన రహదారి వెంట నిర్మించిన స్తూపంవద్ద దానూరి చిత్రపటానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎంపీపీ ముత్తినేని సుజాత పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. మల్లెలమడుగు మొండికుంట రామచంద్రాపురం ఎంపీటీసీలు బేతం రామకృష్ణ కమటం నరేష్ గాదె జయ రామచంద్రాపురం సర్పంచ్ కాకా అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి కందాల వెంకటరెడ్డి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయి

### 13వ అంబేద్కర్ క్రికెట్ టోర్నీని ప్రారంభించిన పాయం

అశ్వాపురం,జనవరి05,ప్రభాతవార్త.



మల్లెలమడుగు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మల్లెలమడుగు క్రీడాప్రాంగణంలో నిర్వహిస్తున్న 13వ అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంటును శుక్రవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాయం మాట్లాడుతూ క్రీడలు దేహ దారుఢ్యంతో పాటు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని యువత మధ్య స్నేహ సంబంధాలు పెంపొందిస్తాయని అన్నారు. క్రీడా పోటీలలో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎలాంటి వివాదాలకు తావు లేకుండా సామరస్యంగా క్రీడలు నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఎంపీపీ ముత్తినేని సుజాత బౌలింగ్ చేయగా ఎమ్మెల్యే పాయం బ్యాటింగ్ చేసి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లెలమడుగు మొండికుంట రామచంద్రాపురం ఎంపీటీసీలు బేతం రామకృష్ణ కమటం నరేష్ గాదె జయ రామచంద్రాపురం సర్పంచ్ కాకా అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి కందాల వెంకటరెడ్డి ముత్తినేని శ్రీనివాసరావు ఒరుగంటి రమేష్‌బాబు కోమటిరెడ్డి వెంకటరెడ్డి భూరెడ్డి వెంకటరెడ్డి కొండాబత్తుల ఉపేందర్ గుర్రం చెన్నయ్య ఆవుల రవి సురకంటి వెంకటరమణారెడ్డి రాగం మల్లయ్య అంబేద్కర్ యూత్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## వ్యాపారంలో పోటీ స్నేహపూర్వకంగా సాగాలి

చుంచుపల్లి, జనవరి 5 - ప్రభాతవార్త:

వ్యాపారంలో పోటీ స్నేహపూర్వకంగా సాగాలని, ఏజెన్సీ ప్రాంతాలకు కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో కార్పోరేట్ స్థాయి వ్యాపార సంస్థలు స్థాపించడం అభినందనీయమని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రాంరాజ్ కాటన్ షాపింగ్ హాల్‌ను ఆయన ప్రారంభించారు. కార్పోరేట్ స్థాయిలోని వ్యాపారులను స్వాగతిస్తున్నామని, వ్యాపారాభివృద్ధితోనే ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని, పరిసర ప్రాంతాలు అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, నాయకులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు వాసిరెడ్డి మురళి, గనిగళ్ల వీరస్వామి, బానోత్ గోవిందు, యాంద్ర మహేష్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:

భారత రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ ప్రాంతమైన అన్నపురెడ్డిపల్లి మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగాలు గిరిజనులతో భర్తీనత చేయాల్సి ఉండగా ఏజెన్సీ చట్టానికి విరుద్ధంగా గత హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ సమీప బంధువైన బీసీ సామాజిక వర్గానికి చెందిన దుర్గాభవాని అనే ఆమెకు ఏఎన్ఎం ఉద్యోగం ఇవ్వడంపై విచారణ జరిపించాలని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు కోరారు. వైద్య ఆరోగ్యశాఖలో జరిగిన అవకతవకలపై పూర్తి విచారణ జరిపించాలని మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ నాయక్, కుశాల్ నాయక్, కుమార్ నాయక్, బాలు నాయక్, సంతోష్ నాయక్, గని నాయక్‌లు పాల్గొన్నారు.



# పండితాపురంలో ప్రజా పాలనకు విశేష స్పందన

**కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పండితాపురంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలనకు విశేష స్పందన లభించింది. సంత ప్రాంగణంలో నిర్వహించిన సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై 6గ్యారంటీలకు సంబంధించిన ప్రయోజనాలు పొందేందుకు ధరఖాస్తులను అధికారులకు అందజేశారు. ఇంటింటికి ముందుగానే దరఖాస్తులను గ్రామ పంచాయితీ సర్పంచ్ మూడు దుర్గా జ్యోతి, ఉప సర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి గుగులోత్ నెహ్రూ సారథ్యంలో సిబ్బంది అందించడంతో పెద్ద సంఖ్యలో హాజరై ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో ధరఖాస్తులను ప్రజలు అధికారులు, ఉద్యోగులకు అందించడంతో సభ విజయవంతమైంది. ఈ సందర్భంగా జరిగిన



సభలో ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల స్పెషల్ ఆఫీసర్ జి. రవికుమార్ మాట్లాడుతూ.... అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సర్కార్ అందజేస్తుందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ పి. ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో పోలీసులు విస్తృత బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అద్దంకి శ్రీరాణి, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, భూక్యా నాగేంద్రబాబు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హోరాహోరీగా కొనసాగుతున్న గిరిజన క్రీడోత్సవాలు



**పాల్వంచ, జనవరి 5 - ప్రభాతవార్త:**







ఐటీడీఏ భద్రాచలం పరిదిలో మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో 4వ రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాలు గురు, శుక్రవారాలు హోరాహోరీగా జరిగాయి. కలెక్టర్, ఐటీడీఏ పీవోలు ప్రారంభించిన ఈ పోటీలు రెండవ రోజు మొత్తం 8 అంశాలు ఆర్చరీ, చెస్, క్యారమ్స్, టెన్నికాయిట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో హోరాహోరీగా క్రీడాకారులు తలపడానడరు. తమ ప్రతిభను చూపించారు. క్రీడోత్సవాలను ట్రైబల్ వెల్ఫేర్ స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్ జ్యోతి పర్యవేక్షించారు. డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ క్రీడా పోటీలకు క్రీడాకారులకు సకల ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఏటీడీవోలు





చంద్రమోహన్, బహీరుద్దీన్, నరసింహారావు, ఏర్పాట్ల పర్యవేక్షణకు తోడ్పడుతున్నారు. ఈ క్రీడా పోటీలను స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, వెంకటనారాయణ, వీర నాయక్, బుగ్గ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత ప్రజల బాధ్యత : ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్

**పాల్వంచ క్రైం, జనవరి 5 - ప్రభాతవార్త:**

పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న పాల్వంచ పట్టణంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సమస్యలపై చర్యలు తీసుకుంటున్నారు. పట్టణ ప్రధాన కూడళ్లలో పోలీస్ కానిస్టేబుళ్లు విధులు నిర్వహిస్తున్నారు. వాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీస్ వారికి సహకరించాలని మీ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని బైక్‌లపై వచ్చే వారు హెల్మెట్లు ధరించి కార్లు నడిపే వారు సీటు బెల్టు పెట్టుకోవాలని మోటార్ సైకిల్, కాచర్ల చలానాలు పదో తారీకు లోపల చెల్లించినట్లైతే 80 శాతం సబినసడీ ఉన్నందున ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.



## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల

**పాల్వంచ, జనవరి 5 - ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలను డీసీఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా అదనపు కలెక్టర్లు రాంబాబు, సహకార శాఖాధికారి వెంకటేశ్వర్లు, డీపీఆర్‌వో శ్రీనివాస్‌లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నాయకులు ఉండేటి శాంతివర్ధన్, గందు భరత్, పాత పాల్వంచ చారీ పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్‌ను సన్మానించిన ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు

**మహబూబాబాద్,జనవరి5,ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అద్వైత్‌కుమార్‌సింగ్‌ని జిల్లా ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించి బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం రాష్ట్రంలో అతిపెద్ద గిరిజన జిల్లా మహబూబాబాద్ అని జిల్లాలో ఉన్న భూ సమస్యలు, వైద్య, ఆరోగ్య, ఎడ్యుకేషన్ సంబందిత సమస్యల గురించి వివరించగా సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామి ఇచ్చారన్నారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీనాయక్, పట్టణ అధ్యక్షుడు ధరావత్ హాతిరాంనాయక్‌లు ఉన్నారు.




## ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి



**ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త5:**

అర్హులైన ప్రతి పేదవాడికి రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ఆరు గ్యారంటీల అందేలా అధికారుల కృషి చేయాలని స్థానిక 23వవార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్ అధికారులను కోరారు. శుక్రవారం పట్టణంలోని 23వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యాక్రమంలో అయన పాల్గొని మాట్లాడుతూ, ఆరు గ్యారంటీల పథకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగ చేపట్టిని ప్రజాపాలన కార్యక్రమం ద్వార పేద ప్రజలకు ఆందించే ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేసే దిశగ ప్రభుత్వం చోరవ చూపటం అభినందనీయమన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సోనియాగాంధీ రూపొందించిన ఆరు గ్యారింటల సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమంచేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఉచితంగ దరఖాస్తులు అందజేసి వారి వద్ద నుంచి తిరిగి తీసుకోవటం జరుగుతుందన్నారు. పథకాల అమలు విషయంలో దళారులను నమ్మ వద్దని, ఇలాంటి వారు ఉంటే వారిపైకఠిన చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో ఒకటైన మహిలలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం పరిధిని రూ.10లక్షలకు పెంచటంజరిగిందన్నారు. ప్రత్యేక అధికారులు సతీష్, వెంకట నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బంపర్, బుల్లమ్మ, ఆర్‌పీ అనంతనాగలక్ష్మి తదితరలు పాల్గొన్నారు. ఇదిఇలాఉండగ ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, ప్రధాన కార్యదర్శి జాఫర్, కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూప, వర్కింగ్‌ప్రెసిడెంట్ నిర్మల, ఉపాధ్యాక్షురాలు చెంచమ్మ, నరేష్, మధుకర్, విల్సన్ తదితరులు దరకాస్తుల స్వీకరణ విధానాన్ని పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపేదవాడికి అన్ని పథకలాను అందజేస్తుందన్నారు.

## ఏజేన్సీలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి :డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సంపత్



**ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త5:**

సీజన్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కలిపించాలని, ఇందుక కోసం అవసరమైతే ఏజేన్సీ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులను సైతం ఏర్పాటుచేయాలని జిల్లా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ సంపత్ ఇల్లందు మెడికల్ షాప్స్ ఆసోసియోషన్ కు సూచించారు. శుక్రవారం అసోసియోషన్ సభ్యులు అయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీరామ జన్మభూమి మందిరం, అయోధ్య ఫోటో ప్రతిమ కార్డ్‌తోపాటు, శ్రీరామ జయరామ అనే జయమ మహామంత్రంకు సంబంధించిన కరపత్రంలును సైతం అందజేశారు. ఈ కార్యమ్రకంలో ఇల్లందు మెడికల్ షాప్స్ ఆసోసియోషన్ అధ్యక్షుడుపసుమర్తి లక్ష్మిణ్‌రావు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు, కోశాధికారి జహీర్ ఆహ్మద్, ఉపాధ్యాక్షుడు రామ్‌కుమార్ మౌర్య, జిల్లా కమిటీ సభ్యులు కొత్తురు రామారావులు ఉన్నారు.

# రైతన్నకు అందని పంట పెట్టుబడి సాయం

### రైతుల ఖాతాల్లో జమకాని నగదు

### రైతులకు తప్పని అప్పుల తిప్పలు!!

దమ్మపేట, జనవరి 5 (ప్రభాతవార్త):
రైతుబంధు పథకం డబ్బుల జమ ప్రక్రియ నత్తనడక సాగడంతో రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు(పంట పెట్టుబడి మద్దతు పథకం) మందకొండిగా సాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ వలన ఆగిన పెట్టుబడి సాయం ఎన్నికల రిజల్ట్ వచ్చిన వెంటనే రైతుల ఖాతాల్లో జమ అవుతాయని ఎదురు చూసిన రైతులకు ఎదురు చూపులే మిగిలాయి. కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలు ప్రకటించిన విధంగా కాకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన విధంగానే ఈ సీజన్‌లో ఎకరానికి రూ.5వేల చొప్పున రైతుల కాతాల్లో జమ చేయడానికి వచ్చజెండా ఊపింది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురానున్న రైతు భరోసా పథకంపై ఇప్పటి వరకు ఎలాంటి విధి విధానాలను రూపొందించలేదు. దీని కారణంగా పాత పద్దతినే రైతులకు డబ్బు జమచేసే ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. అయితే తొలుత అరెకరం, ఎకరం లోపు భూమి



ఉన్న రైతుల ఖాతాల్లో మాత్రమే రైతుబంధు డబ్బులను జమచేసినట్లు తెలుస్తోంది. ఆ తరు వాత దశల వారీగా పెంచుతూ పెట్టుబడి సాయం జమచేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిం చింది. అయితే యాసంగి సీజన్ ప్రారంభం నెల రోజులు దాటినా రైతులకు పెట్టు బడి సాయం ఇప్పటి వరకూ అందలేదు. దీంతో పెట్టుబడికి డబ్బులు లేక ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అప్పులు చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. మిగతా రైతులు రైతుబంధు సాయం కోసం ఎదురు చూస్తున్నారు. చాలా మంది రైతులు రైతుబంధు రూపంలో పంట సాయం వస్తుందనే నమ్మకంతో దళారుల వద్ద అప్పులు తీసుకువచ్చి పంటలను సాగు చేసుకుంటున్నారు. ఇప్పటికి రైతుబంధు అందక పోవడంతో తెచ్చిన అప్పు లపైవడ్డీ పెరుగుతున్నాయని రైతులు మదనప డుతున్నారు. ఈ క్రమంలో ఆ రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. అయితే ప్రభు త్వం వెంటనే రైతులకు కూడా పంట సాయం ఖాతాలో జమచేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

# నాథ్ సీడ్స్‌తో అధిక దిగుబడులు

ముదిగొండ,జనవరి 5, (ప్రభాతవార్త) :
నాథ్ సీడ్స్ శక్తి ప్లస్ మిర్చి విత్తనాలతో అధిక దిగుబడులు వస్తాయని నాథ్ బయోజీన్స్ (ఇండియా) లిమిటెడ్ సెల్స్ ఆఫీసర్ రాజారెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. మండల పరిధిలో పమ్మి గ్రామంలో రైతు చావా శ్రీనివాసరావు మిర్చి తోటలో నాథ్ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో క్షేత్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిర్చి తోటను కలియతిరిగి దిగుబడి బాగుందని రైతు శ్రీనివాసరావును అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించి కుక్కరును బహుమతిగా అందజేశారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ.... నాథ్ సీడ్స్ శక్తి ప్లస్ మిర్చి విత్తనాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయన్నారు. శక్తి ప్లస్ మిర్చి విత్తనాలు సాగు చేసి మిర్చి పంట దిగుబడులు అధికంగా పొందాలని పొందాలని ఆయన రైతులకు కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపురం గ్రామ ఉప సర్పంచ్ అవసాని వెంకన్న, నాథ్ సీడ్స్ సెల్స్ మేనేజర్ సాయి, భారతి సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ ఏపూరి ఉపేందర్, భారతి సీడ్స్ సిబ్బంది రాధారావు నవీన్, మధురెడ్డి, రైతులు వడ్డేల్లి వీరరాఘవులు, వడ్డెల్లి కిరణ్, మేకపోతుల భద్రయ్య, కాశయ్య, రేగళ్ళ సీతారాములు, ఏపూరి శ్రీనివాసరావు, నెల్లూరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చొరవతో రైతులకు ఊరట

ముదిగొండ,జనవరి 5, (ప్రభాతవార్త) :
ముదిగొండ మీదుగా కోదాడ జాతీయ రహదారి నిర్మాణం అవుతున్న నేపథ్యంలో ముది గొండ గ్రామానికి చెందిన రైతుల భూములకు వెళ్లేందుకు జాతీయ రహదారి నుండి అనుమతి కల్పించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినీ ముదిగొండ రైతులు విజ్ఞప్తి చేయగా స్పందించిన కిషన్‌రెడ్డి సంబంధిత మంత్రి నితిన్ గడ్కరీ కార్యాలయానికి రైతుల సమస్యను పరిష్కరిం చాల్సిందిగా కోరుతూ లేఖ రాసిన నేపథ్యంలో స్పందించిన ఎన్‌హెచ్ఎఐ అదికారులు జాతీయ రహదారి వద్ద రైతులు రోడ్డు క్రాస్ చేసే విధంగా తగు ఏర్పాట్లు చేయబోతున్నట్లు రైతులు సమక్షంలో ప్రకటించారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.... ముదిగొండ గ్రామ రైతుల సమస్యను అర్థం చేసుకొని స్పందించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఎన్‌హెచ్ఎఐ ఐపిడి ఇతర అధికారులకు రైతుల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌హెచ్ఎ పీడీ ప్రత్యేక చొరవతో సంబంధిత స్థలానికి చేరుకున్న



అధికారులు స్థానిక రైతులు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక నాయకులు రైతులతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఎటువంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు క్రాస్ చేసే విధంగా రహదారి పనులను నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్‌హెచ్ఎఐ అదికారుల స్పష్టమైన హామీతో మిఠాయిలు పంచుకున్న గ్రామస్తులు రావులపాటి స్వరాజ్, వేగినాటి ముత్తయ్య, మందడపు ఉపేందర్, వెంకయ్య, రామారావు, శ్రీనివాసరావు, ఉన్నం వెంకయ్య, అలకుంట్ల భద్రయ్య, వడ్డం రవి, పట్టు బాబురావు, గుర్రం వెంకయ్య తదితర రైతులు సమస్య పరిష్కారానికి కృషి చేసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఎన్‌హెచ్ఎఐ అదికారులకు బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డికి ఇతర బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అశ్వారావుపేట వార్త

## నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

దమ్మపేట, జనవరి 5 (ప్రభాతవార్త):
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ నేడు అనగా శనివారం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించనున్నట్లు క్యాంప్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. ఉదయం గొర్రెగుట్ట లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అనంతరం పూసుకుంట, గున్నేపల్లి, వడ్లగూడెం, లింగాలపల్లి గ్రామాల్లో జరుగు ప్రజాపాలన గ్రామ సభల్లో పాల్గొనన్నట్లు తెలిపారు.



## గ్రామ సభల్లో పాల్గొన్న ఎంపిపి



అశ్వారావుపేట రూరల్, జనవరి 5 (ప్రభాతవార్త):
మండలం పరిధిలోని పలుగ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొన్నారు. శనివారం మండల పరిధిలోని నారాయణపురం, వినాయకపురం, ఊట్లపల్లితో పాటు అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలను ఆయన సందర్శించారు. ఈ నేపథ్యంలో పలు పథకాలపై ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశల్దార్ కృష్ణప్రసాద్, సర్పంచ్‌లు, పంచాయతీల కార్యదర్శులు, ఉప సర్పంచ్‌లు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేటలో అయోధ్య రాముని అక్షితలు పంపిణీ



అశ్వారావుపేట రూరల్, జనవరి 5 (ప్రభాతవార్త):
అయోధ్య రామ పూజిత అక్షింతలను పంపిణీ కార్యక్రమం మండల కేంద్రం అశ్వారావుపేటలో శుక్రవారం భక్తిశ్రద్దలతో నిర్వహించారు. గ్రామంలో రామ భక్తులు అక్షింతలతో జై శ్రీరామ్ నినాదాలతో హిందు బంధువులకు అక్షింతలు, స్వామివారి చిత్రం, రామ మందిర నిర్మాణానికి సంబంధించి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## చంద్రబాబు బహిరంగ సభ విజయవంతం చేయాలి

దమ్మపేట, జనవరి 5 (ప్రభాతవార్త):
ఈనెల 7న ఏపిలోని తిరువూరు గ్రామంలో జరుగు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి బహిరంగ సభను విజయవంతం చేయాలని దమ్మపేట మండల టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. కృష్ణాజిల్లా తిరువూరులో ఆదివారం జరిగే బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# రశీదు తప్పనిసరిగా తీసుకోవాలి







**కారేపలి, జనవరి 5, ప్రభాతవార్త :**

ప్రజా పాలన గ్రామసభలో అధికారులు అందజేస్తున్న రశీదులను ధరఖాస్తుదారులు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సింగరేణి ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ శుక్రవారం పేర్కొన్నారు. ప్రజా పాలన పేరుతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు మండలంలో కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి, మదారం, గేటు రేలకాయలపల్లి, జైతంతండా గ్రామాలలో నిర్వహించారు. ఆయా గ్రామసభల బాధ్యులు సింగరేణి ఎంపీడీవో ఎం చంద్రశేఖర్, తహశీల్దార్ వంకాయల సురేష్, డిప్యూటీ తహశీల్దార్ కె లక్ష్మీలు ముందస్తుగానే గ్రామ సభల ఏర్పాట్లపై సమీక్ష చేయడంతో ఆయా గ్రామ సభలలోని ధరఖాస్తు దారుల సంఖ్య ఆధారంగా పంచాయితీ పరిధిలోని గ్రామాలలో సైతం కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ.... రైతులకు సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకాలు లేకపోతే భూముల వవరాలను తెలియజేయవచ్చున్నారు. అదే విధంగా ఇతర సమస్యలు ఏమైనా ఉంటే ధరఖాస్తు ద్వారా తమ ఫిర్యాదులను అధికారులకు అందజేయవచ్చున్నారు. 6గ్యారంటీల అమలు కోసం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన సభల్లో భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి పూర్తి చేసిన ధరఖాస్తు ఫారాలను అందజేస్తున్నారు. గ్రామ సభలలో సహాయక సిబ్బంది ఏర్పాటు చేసి ధరఖాస్తులు నింపడంతో లబ్దిదారులకు సులువుగా తమ ధరఖాస్తు అందించే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. గ్రామ సభకు ముందుగా ఆయా ధరఖాస్తులతో పాటు ఏవైనా ఇతర సమస్యలు ఉంటే తెల్ల కాగితం పైన రాసి ఇస్తున్నారని వాటిని స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా మాదారం ఉసిరికాయలపల్లి పంచాయితీలలో ఎక్కువగా ధరఖాస్తుదారులు ఉండడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్తి రోజు గ్రామ సభ నిర్వహించారు. ఇప్పటివరకు గ్రామ సభలో వచ్చిన ధరఖాస్తులను ఆన్‌లైన్ చేసేందుకు ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందిని అవసరమైన పరికరాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. దాదాపుగా ప్రతి గ్రామ సభ మొదటి 2గంటల్లోనే ధరఖాస్తుదారులు అధిక సంఖ్యలో ధరఖాస్తులు అందజేస్తున్నారు. కాగా మండల ప్రత్యేక అధికారి కె అజయ్‌కుమార్ గ్రామ సభలను సందర్శిస్తూ ఎప్పటికప్పుడు అధికారులకు తగు సూచనలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయితీల సర్పంచులు అజ్మీర్ నరేష్, బానోత్ బన్సీలాల్, సక్రాం, కార్యదర్శులు నరేష్, రవి, రాజు, గౌతమి వారం గ్రామ ఉప సర్పంచ్ భాగం వెంకట అప్పారావు, కుర్ర శ్రీనివాసరావు, ఎస్‌కె బందేల్లి తదితరులు పాల్గొన్నారు.

# రైతు బందు వెంటనే విడుదల చేయాలి

## ప్రజా సమస్యలపై సీపీఎం ధరఖాస్తులు





**కారేపల్లి, జనవరి 5,, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం 6గ్యారంటీల అమలుకు ఏర్పాటు చేస్తున్న ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజల వ్యక్తిగత సమస్యలపై ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజల వ్యక్తిగత సమస్యలపై ధరఖాస్తులను ఇప్పిస్తున్నట్లు సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె నరేంద్ర, సర్పంచ్ బానోత్ బన్సీ లాల్‌లు శుక్రవారం తెలిపారు. ఉసిరికాయలపల్లి , గేటురేలకాయలపల్లి, జైత్రాతండా గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాలకు హాజరైనారు. ప్రజాపాలన ధరఖాస్తులపై వారు అవగాహన కల్పించారు. లబ్దిదారుల ధరఖాస్తులను పూరించి అధికారులకు అందించి రశీదు పొందేలా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ..... గత ప్రభుత్వం పాలనలో లోపాలను పునరావృత్తం కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా ప్రభుత్యం చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు యాసంగి రైతుబంధు కోసం ఎదురుచూస్తున్నారని, వెంటనే నిధులు రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండన చేశారు. రైతు రుణమాఫీపై సత్వరమే చర్యలు తీసుకొని ఖరీఫ్ సీజన్‌లోపు కొత్త రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు రూ. 2,500లు జనవరి లోపు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించటం హర్షనీయమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, తేజావత్ చందర్, మండల వెంకటేశ్వర్లు, పచ్చిపాల రమేష్, దాసరి సైదులు, నర్సయ్య, పండగ కొండయ్య, కుర్సం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం ముందడుగు



**కారేపల్లి,జనవరి 5, ప్రభాతవార్త :**

పీసీసీ సీపీఐ ఎంఎల్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా, సీపీఐ ఎంఎల్ రివల్యూషనరి ఇన్సియేటీవ్, మూడు విప్లవ కమ్యూనిస్టు పార్టీల వీలీనమవుతున్న సందర్భంగా ఖమ్మంలో జరిగే ఐక్యతా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ శుక్రవారం పిలుపునిచ్చారు. సింగరేణి మండలం మాదారం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ... భారత విప్లవోద్యమం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నదన్నారు. మారిన పరిస్థితులను సరిగ్గా అంచనా వేసుకోలేకపోయిందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశ పెట్టుబడిదారీ విధానం విసిరే సవాళ్ళను అధిగమించడానికి కమ్యూనిస్టు విప్లవోద్యమం సైతం మార్పులు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆ కృషి కొనసాగింపే మూడు పార్టీల ఐక్యత అని అన్నారు. 14రాష్ట్రాలలో వివిధ స్థాయిలలో పనిచేసే మూడు పార్టీలు కలిసి చర్చించుకుని ఒక అవగాహన ఏర్పరచుకొని ఐక్యం కావాలని నిర్ణయించుకున్నాయన్నారు. 2024 మార్చి 3,4,5వ తేదీల్లో ఖమ్మంలో ఐక్యతా మహాసభ ఉంటుందన్నారు. దేశంలో బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి ఈ ఐక్యత సభ ఒక ముందడుగుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. మార్చి మూడున వేలాది మందితో ఖమ్మం నగరంలో మహా ప్రదర్శన బహిరంగ సభ 4,5వ తేదీలలో జరిగే మహాసభకు దేశవ్యాప్తంగా 500మంది ప్రతినిధులు హాజరవుతారని వారన్నారు. మూడు విప్లవ పార్టీల ఐక్యత మహాసభకు ఆర్థికంగా సహకరించి బహిరంగ సభ ప్రదర్శనకు వేలాదిగా ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్‌వీ రాకేష్, మండల నాయకులు గుగులోతు తేజనాయక్, వేములపల్లి వీరన్న, సత్తిరెడ్డి, కోయిల శ్రీను, రావుల నాగేశ్వరరావు, ముత్తి నాగేశ్వరరావు, చీమల వెంకన్న, వేములపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## వైరాలో ఫోన్‌పే ద్వారా ఘరానా మోసం



**వైరా, జనవరి05,ప్రభాతవార్త:**

వైరాలోని మధిర రోడ్డులో ఉన్న రఘు ఎలక్ట్రికల్ షాపు నందు యజమాని ఒంటరిగా ఉండటం చూసి పక్కా ప్రణాళికతో మెడలో చైను కోసం ప్రయత్నించగా వాళ్ళ మీద అనుమానం వచ్చిన యజమాని భర్తకు ఫోన్ చేయగా వాళ్ళు మాట మార్చి మాకు మోటార్ కావాలంటూ మాట కలిపి మేము వైరా పోలీస్‌స్టేషన్ ప్రక్కన బ్యూటీ పార్లర్ నడుపుతున్నామని మాయమాటలు చెప్పి మోటార్‌ను తీసుకొని ఆటోలో పెట్టి ఫోన్‌పే చేశామంటూ బోల్తా కొట్టించారు. ఆటోలేట్ అవుతుందంటూ హడావుడిగా చేసి అక్కడి నుండి వారు మోటార్‌తీసుకొని వెళ్లిపోయారు. షాపుయజమాని భర్త వచ్చి సందేహం వచ్చి ఫోన్‌పే చెక్ చేయగా ఫోన్‌పేలో అమౌంట్ రాలేదు అని తెలుసుకొని వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరు మహిళలు, ఒక ఆటోడ్రైవర్ సిసి పుటేజ్ ఆధారంగా వీళ్ళు కనిపిస్తే ఈ 9348651536, 8712659148 నెంబర్లకు ఫోన్ చేయాలని వైరా ఎస్సై తెలిపారు. కావున ప్రజలందరూ షాపు యజమానులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ



**వైరా, జనవరి05,ప్రభాతవార్త:**

తమ కుటుంబాల అవసరార్థమై తోపుడు బండ్లపై మారుతున్న ప్రకృతి పరిస్థితులను, ఎండ తీవ్రతలను భరిసూనత వివిధ రకాల సామాగ్రి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న మహిళలకు చేయూతనిచ్చే ఉద్దేశ్యంతో నల్గొండ లయన్ హంగర్ రిలీఫ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ కెవి.ప్రసాద్ సహకారంతో గొడుగులను అందించారు. స్థానిక సైదులు స్వామి గుడి వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలోనే ఉంటూ సామాగ్రిని అమ్ముకుంటున్న మహిళలకు లయన్స్‌క్లబ్ వారు ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ను కలసిన మున్సిపల్ కమిషనర్

**మరిపెడ, జనవరి5,ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అద్వైత్‌కుమార్‌సింగ్‌ను కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం మరిపెడ మున్సిపల్ కమిషనర్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజే శారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందజేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషిచేయాలని తెలిపారు.

# రేజర్లను మోడల్ గ్రామంగా తీర్చి దిద్దుతా





సత్తుపల్లి, జనవరి 05, ప్రభాతవార్త :

రూ.46 లక్షలతో సీసీరోడ్లు, డ్రైనేజీలు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మండల పరిధిలోని రేజర్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మోడల్ గ్రామంగా తీర్చి దిద్దుతానని ఎమ్మెల్యే డా.రాఘమయి దయానంద్ అన్నారు. గ్రామంలో రూ. 46 లక్షల సింగరేణి నిధులతో సిసి రోడ్లు, డ్రైన్స్ నిర్మాణాలకు శుక్రవారం ఎమ్మెల్యే రాఘమయి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభయ హస్తం 6 గ్యారెంటీల అమలులో భాగంగా తొలుత రెండు పథకాలు అమలు చేయడం జరిగిందని, మిగతా 4 పథకాలు ప్రజా పాలన గ్రామ సభల ద్వారా ప్రజల వద్ద దరఖాస్తులు తీసుకొని దశల వారిగా ఆ పథకాలను కూడా అమలు చేసి తీరుతామని ఎమ్మెల్యే అన్నారు. గడిచిన 15 ఏళ్లగా గ్రామాలు అభివృద్ధి చెందక నిరుపేదలు ఎ ంతో మంది వివిధ సమస్యలతో బాధలు పడుతున్నారని, ప్రజలు గత పాలకులపై విరక్తి చెంది మార్పు కోరుకొని నాపై నమ్మకంతో నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించారని దానికి ప్రతిగా కోరుకున్న విధంగా మీ సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి అన్నారు. రేజర్ల గ్రామాన్ని మిగతా గ్రామాలతో పోలిస్తే అభివృద్ధిలో మోడల్ గ్రామంగా తీర్చి దిద్దుతాతని ఈ సందర్భంగా ఆమె అన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే రాఘమయిదయానంద్‌కు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు ఎదురేగి స్వాగతం పలికి హరిజన వాడ, మాలపల్లితో పాటు ఆమెను ఊరేగింపుగా వీధుల్లో తిప్పారు. గ్రామంలో ఎమ్మెల్యే రాఘమయి దయానంద్ ఓపెన్ టాప్ జీపుపై ప్రజలకు అభివాదం చేశారు. అలాగే పట్టణంలో 17,20వ వార్డులలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను నిశ్వార్థంగా పక్షపాతంగా పనిచేసి ప్రజలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే రాఘమయి దయానంద్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ జక్కుల ప్రభాకర్,పార్టీ ప్రముఖులు భీమిశెట్టి సుబ్బారెడ్డి, కాసర్ల రాంబాబు, దేశిరెడ్డి దామోదర్‌రెడ్డి, బత్తుల భరత్, కమల్‌రాజు,గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కమిషనర్ కోడూరి సుజాత, తహసీల్దార్ యోగీశ్వరరావు, పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, మందపాటి పద్మవతి జ్యోతి, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, అధికారులు, అనధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీయుతంగా "వార్త"

## క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే డా. రాఘమయి

సత్తుపల్లి, జనవరి 05, ప్రభాతవార్త :

వార్త తెలుగు జాతీయ దిన పత్రిక రాజకీయ పార్టీలకు అతీయుతంగా సమాజ అభివృద్ధి కోసం గత 25 ఏళ్ల నుండి సమాజంలో పని చేస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డా.రాఘమయి దయానంద్ కితాబిచ్చారు.మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి స్వగృహంలో శుక్రవారం వార్త నూతన సంవత్సర క్యాలెండర్ 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే డా. రాఘమయి చేతుల మీదుగా ఆవిష్కరించారు. 1995లో ఉద్భవించిన జాతీయ తెలుగు దిన పత్రిక నిజాలు నిర్భయంగా రాస్తూ సమాజంలో తన ప్రత్యేకతను చాటుకుంటూ దినదినాభివృద్ధి చెందుతున్న వార్త దినపత్రికకు ప్రత్యేక గుర్తింపు ఉందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ భవిష్యత్‌లో వార్త మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వార్త ఆర్‌సి ఇంచార్జి చక్రపు త్రిమూర్తులు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు



నారాయణవరపు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ జక్కుల ప్రభాకర్,పార్టీ ప్రముఖులు భీమిశెట్టి సుబ్బారెడ్డి, కాసర్ల రాంబాబు, దేశిరెడ్డి దామోదర్‌రెడ్డి, బత్తుల భరత్, కమల్‌రాజు,గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి తదితర ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలనా దరఖాస్తుల ఆన్‌లైన్ షురూ...



తల్లాడ, జనవరి 5, ప్రభాతవార్త

ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో మండల స్పెషలాఫీసర్ ఆంజనేయులు పర్యవేక్షణలో తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో దాదాపు 30 మంది ఆపరేటర్లు ఆన్‌లైన్ ప్రక్రియను చేపట్టారు. ఉదయం ఖమ్మంలో కలెక్టర్ విపి గౌతమ్ పర్యవేక్షణలో శిక్షణ పొందిన ఆపరేటర్లు సాయంత్రం ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఎం. భాస్కర్, ఎఎస్ఓ తిరుపతిరావు, ఏపిఎం కోటయ్య పాల్గొన్నారు.

## రామానుజవరం, కుర్నవల్లి ప్రజాపాలన గ్రామసభలు



తల్లాడ, జనవరి 5, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం గ్రామసభలు మండల పరిధిలోని రామానుజవరం, లక్ష్మీపురం, కుర్నవల్లి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి మాట్లాడుతూ గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా కార్యక్రమాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్లు భాస్కర్, ఎఎస్ఓ తిరుపతిరావు, పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసరావు, వెంకట్, లక్ష్మీపురం సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, కార్యదర్శి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.




## 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

పెనుబల్లి, జనవరి 05, ప్రభాతవార్త

మండల పరిధిలోని అడవిమల్లేల గ్రామంలో గల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు శనివారం లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం. రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం గం. 11.00లకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## బయ్యన్నగూడెంలో ప్రజా పాలనా గ్రామసభ



పెనుబల్లి, జనవరి 05, ప్రభాతవార్త

మండల పరిధిలోని బయ్యన్నగూడెం గ్రామంలో ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి హాజరై దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజా పాలనా కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ నిరంతర ప్రక్రియ అని మరలా తిరిగి 4 నెలలు తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలేఖ, వైస్ సర్పంచ్ డి. మాధవ్, ఎంపిడిఓ, ఎస్సై, ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి మద్ధతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుంది

- మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



కల్లూరు, జనవరి 5, ప్రభాతవార్త

బీఆర్ఎస్ పార్టీకి మద్ధతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శుక్రవారం సండ్ర కల్లూరు మండలంలో జరిగిన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. పట్టణ పరిధిలోని స్వాగత్ రెస్టారెంట్ ప్రక్కన బీఆర్ఎస్ మండల నాయకులు కట్టా ఆర్లప్ప నిర్మించిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో సండ్ర ముఖ్య అతిధిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కల్లూరు పంచాయితీలోని జిడిబి పల్లిలో జరిగిన వివాహ రిసెప్షన్‌లో సండ్ర పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు, నాయకులకు అన్ని వేళలా నేను అందుబాటులో ఉంటానని, పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, ఎఎంసి చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, చల్లగుళ్ళ కృష్ణయ్య, బోబోలు లక్ష్మణరావు, మోదుగు పుల్లారావు, మాజీ జట్పిటిసి మేకల కృష్ణ, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, సరాబు వెంకటేశ్వరరావు, కాటేపల్లి రజనీకాంత్, పోట్రు కిరణ్, పెద్దబోయిన నారాయణరావు, పాలడుగు శంకర్‌రావు, ఆలయ కమిటి సభ్యులు అజ్మీరా జమలయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, చిన్న వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం ముందడుగు



కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త: పీసీసీ సీపీఐ ఎంఎల్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా, సీపీఐ ఎంఎల్ రివల్యూషనరీ ఇన్షియేటీవ్ మూడు విప్లవ కమ్యూనిస్టు పార్టీల విలీనమవుతున్న సందర్భంగా మార్చి 3,4,5వ తేదీల్లో ఖమ్మంలో జరిగే ఐక్యతా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ శుక్రవార పిలుపునిచ్చారు.కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... భారత విప్లవోద్యమం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నదన్నారు.మారిన పరిస్థితులను సరిగ్గా అంచనా వేసుకోలేకపోయిందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశ పెట్టుబడిదారి విధానం విసిరే సవాళ్ళను అధిగమించడానికి కమ్యూనిస్టు విప్లవోద్యమం సైతం మార్పులు చేసుకోవాల్సి ఉందన్నారు.ఆ కృషి కొనసాగింపే మూడు పార్టీల ఐక్యత అని అన్నారు.14రాష్ట్రాల్లో వివిధ స్థాయిలలో పనిచేసే మూడు పార్టీలు కలిసి చర్చించుకుని ఒక అవగాహన ఏర్పరచుకొని ఐక్యం కావాలని నిర్ణయించుకున్నాయన్నారు. 2024మార్చి 3,4,5వ తేదీల్లో ఖమ్మంలో ఐక్యతా మహాసభ ఉంటుందన్నారు.దేశంలో బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి ఈ ఐక్యత సభ ఒక ముందడుగుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు.

మార్చి 3వ తేదీ వేలాది మందితో ఖమ్మం నగరంలో మహా ప్రదర్శన, బహిరంగ సభ 4,5వ తేదీలలో జరిగే మహాసభకు దేశవ్యాప్తంగా 500లమంది ప్రతినిధులు హాజరవుతారని వారన్నారు.మూడు విప్లవ పార్టీల ఐక్యత మహాసభకు ఆర్థికంగా సహకరించి బహిరంగ సభ ప్రదర్శనకు వేలాదిగా ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాపంథా సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్వి రాకేష్, మండల నాయకులు రాజు, రాము, సర్వయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో విజయవంతంగా ముగిసిన ప్రజా పాలన గ్రామ సభలు

## 14,017 దరఖాస్తులు స్వీకరణ





కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త: కామేపల్లి మండలంలో వారం రోజులపాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలు శుక్రవారం సాయంత్రం విజయవంతంగా ముగిశాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని 24గ్రామ పంచాయితీలలో గ్రామ సభలను నిర్వహించారు.అట్టి గ్రామసభల్లో ప్రజల నుండి 6గ్యారంటీ స్కీములకు సంబంధించి 14,017దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ చల్లూరి సుధాకర్ తెలిపారు.అదే విధంగా 1655 ఇతర దరఖాస్తులు కూడా రావడం జరిగిందని తెలిపారు.గ్రామ సభల విజయవంతానికి సహకరించిన అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, రాజకీయ పక్షాల శ్రేణులు, సిబ్బందికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అందరి భాగస్వామ్యం, సహకారంతో సభలు విజయవంతమైనట్లు వారు వెల్లడించారు.

# అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ప్రజలకు మినరల్ వాటర్ పంపిణీ



కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త: కామేపల్లిలో అయ్యప్ప ట్రస్ట్ (సేవా సమితి) ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజలకు మినరల్ వాటర్‌ను పంపిణీ చేశారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వారు మినరల్ వాటర్‌ను అందించారు.ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ చల్లూరి సుధాకర్, స్థానిక సర్పంచ్ అజ్మీర అర్జున్, ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీ,పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, అయ్యప్ప సేవా ట్రస్ట్ బాధ్యులు మొండ్రు పుల్లయ్య, తాళ్లూరి జనార్దన్ గురుస్వామి ప్రారంభించారు.ప్రజలకు మంచినీళ్ళు ఉచితంగా అధించినందుకు అయ్యప్ప సేవా సమితి వారిని అభినందించారు.వారి సేవ నిరతనిప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంతోటి అచ్చయ్య,వైస్ ఎంపిపి అజ్మీర విజయలక్ష్మీ, అజ్మీర రాజునాయక్, అజ్మీర శివనాయక్, ఏనూటి రామనర్సయ్య ,ఎన్వి రాకేష్ తదితరులు పాల్గొన్నార

# అర్హులైన వారందరికి ఆరు గ్యారంటీలు





కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త: అర్హులైన వారందరికీ 6గ్యారంటీలను ప్రభుత్వం అందించి ఆదుకుంటుందని తహశీల్దార్ చల్లూరి సుధాకర్,మండల స్పెషల్ ఆఫీసర్ జి.రవికుమార్, ఏపీఎం కట్టా సురేంద్రబాబు, ఏవో బి.తారాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, డాక్టర్ నెల్లూరి చందన, సర్పంచ్ అజ్మీర అర్జున్, ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్ కుమార్ అన్నారు.కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రజా పాలన గ్రామసభను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. 14ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజల నుండి 6గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేదలందరికీ సంక్షేమ ఫలాలను అందించటమే సర్కారు లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీ, ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు, లైన్‌మెన్ ముడిక శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు హట్కర్ పార్వతి, అనురాధ, రవి, సెర్ప్ సీసీలు పి.శ్రీనివాసరావు, సరోజిని, అంగన్వాడీ టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, వై.జ్ఞానమ్మ, డి.వసంత, ఎస్.సత్యవతి, ఏ.నిర్మల, హెచ్ఈవో బి.దూప్‌సింగ్, ఏఎన్ఎంలు ఎస్.రమాదేవి, సునీత, ఏఈవోలు బి.మహేష్, చంద్రకళ, గ్రామ పెద్దలు అంతోటి అచ్చయ్య, అజ్మీర రాజునాయక్,ఎన్వి రాకేష్,మిషన్ భగీరథ సిబ్బంది కనికరపు వినయ్, కనికరపు సంపత్, పేరసాని సందీప్, సెర్ప్ సిబ్బంది, గ్రామ దీపికలు శీలపాక ఇందిరా, గడ్డం పద్మ, డిప్యూటీ తహశీల్దార్ శంకర్, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది కన్నమాల శ్రీనివాస్, మోసం రవి తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాపాలన గ్రామసభలకు విశేషంగా స్పందన



నేలకొండపల్లి, జనవరి 5 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాల లబ్ది కోసం శుక్రవారం నేలకొండపల్లి గ్రామం నందు జరిగిన ప్రజాపాలన గ్రామసభలకు ప్రజల నుంచి విశేషంగా స్పందన లభించింది. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణ లోని రైతువేదిక, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సత్యసాయిబాబా మందిరం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ప్రజాపాలన గ్రామసభలు విజయవంతమైనాయి. ఈ సంక్షేమ పథకాల కోసం ప్రజలు అత్యంత ఉత్సాహంగా పాల్గొని ధరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల స్పెషలాఫీసర్ బివి రమణ, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ జి.అనురాధబాయి, ఆర్డైఐ ఆలస్యం మధుసూదనరావు, మాధవి, ఐజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఐకేపి ఏపీవో బి.అశోకరాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎన్.దేవేందర్, బి.దినేష్, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, గ్రామ పెద్దలు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, గొలుసు రవి, కొండా కనకప్రసాదు, సామాల కోటేశ్వరరావు, కనమర్లపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ నిధులను వెంటనే విడుదల చేయాలి: గుడవర్తి



నేలకొండపల్లి, జనవరి 5 ప్రభాతవార్త: రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన రూ.2లక్షల రైతు రుణమాఫీ నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. శుక్రవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు తెలంగాణ రైతు సంఘం మండల కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల పెట్టుబడులకు గాను యాసంగి సీజన్‌కు సంభందించి ప్రభుత్వం అందించి రైతుబంధు నిధులను వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని ఆయన చెప్పారు. ప్రస్తుత పరిస్థితులలో ఎండి పోతున్న పంటలను కాపాడేందుకు సాగర్ జలాలను వెంటనే సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి, రచ్చ నర్సింహరావు, నాయకులు ఆలగడప అంజయ్య, కట్టెకోల వెంకన్న, మారుతి కొండలరావు, మేకల శేషుబాబు, చింతలపాటి భాస్కర్, మంకెనపల్లి నర్సింహరావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల బాట పట్టిన మంత్రి తుమ్మల





**తండాల్లో ప్రజలతో మమేకం**

**గ్రామసభల్లో ఆకస్మిక తనిఖీలు**

**ప్రజాపాలన దరఖాస్తులు పరిశీలన**

**సూర్యాతండా, రాంక్యాతండా, శివాయిగూడెం సందర్శన**

**రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి 05:**
రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం గ్రామాల బాట పట్టారు రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో భాగంగా రఘునాథపాలెం మండలం నుంచి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ జరుగుతున్న గ్రామ సభలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. తొలుత మండల పరిధిలోని రాంక్యతండ, సూర్యాతండాల్లో గ్రామసభల వద్దకు చేరుకున్న మంత్రి అక్కడ ఏర్పాటు చేసిన గ్రామసభల తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. తండాల్లో ఏర్పాటుచేసిన సభల్లో పాల్గొన్న తుమ్మల ఏలాంటి హంగు ఆర్భాటం లేకుండా సాదాసీదాగా అక్కడవున్న ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలుకరించి ప్రభుత్వం చేపట్టనున్న ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజాపాలన ప్రజల వద్దకే తీసుకువెళ్లాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ సభల్లో రాజకీయాలకతీతంగా ప్రతిఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారుల మీదే ఆధారపడా ఉందన్నారు. ప్రతి దరఖాస్తుదారుడికి రశీదు తప్పనిసరిగా అందచేయడంతో పాటు వాటిని లబ్దిదారులు భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులను పలుసమస్యలు గ్రామస్తుల సమక్షంలో ప్రస్తావించిన తుమ్మల వాటి పరిష్కారం దిశగా చొరవ తీసుకోవాలని అక్కడికక్కడే ఆదేశించారు అనంతరం శివాయిగూడెం గ్రామంలో డ్రాగన్‌ఫ్రూట్ తోటను రైతులతో కలిసి పరిశీలించారు. ఇక్కడి రైతులతో పంట పెట్టుబడి, దిగుబడి తీరుతెన్నులను మంత్రికి వివరించారు. తుమ్మల సుడిగాలి పర్యటన చేయడంతో అధికారులు హైరానపడ్డారు ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాఘవరపు రామకృష్ణ, తాహశీల్దార్ లూథర్‌విల్సన్, మండల ప్రత్యేక అధికారిణి విజయకుమారి నాయకులు యండి జావీద్, తేజావత్ వెంకన్న, లకావత్ సైదులు, మలీదు వెంకటేశ్వర్లు ,సొసైటీ అధ్యక్షులు తాతా రఘురామ్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు యంపిటీసీలు పాల్గొన్నారు.



## ఖమ్మం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సునీల్‌దత్

**క్రైమ్ ఖమ్మం,ప్రభాతవార్త జనవరి 05 :**



ఖమ్మం జిల్లా నూతన పోలీస్ కమీషనర్‌గా సునీల్‌దత్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నగరంలోనిపోలీస్ కమిషనరేట్ కార్యలయానికి చేరుకున్న సునీల్‌దత్ ప్రస్తుత సీపీ విష్ణు యస్ వారియర్ నుంచి బాధ్యతలు తీసుకున్నారు. 2014 బ్యాచ్‌కు చెందిన ఐపియస్ అధికారి సునీల్‌దత్ హైదరాబాదు సిటీ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తు ఖమ్మం సీపీగా బదిలీ అయ్యారు. గతంలో భద్రాచలం ఎయస్పీగా, జగిత్యాల ఎస్పీగా, భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీగా పనిచేశారు. 2022 జూలై నెలలో హైదరాబాదు డిసీపిగా బదిలీపై వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి జారీచేసిన ఉత్తర్వులు నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.



## గ్రామ సభలను పరిశీలించిన భద్రాచలం ఆర్డిఓ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**
దుమ్ముగూడెం మండలంలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభలను భద్రాచలం ఆర్డిఓ మంగీలాల్ శుక్రవారం పరిశీలించారు. మండల పరిధిలోని కొత్తపల్లి, చిన్ననల్లబల్లి గ్రామపంచాయతీలలో జరుగుతున్న గ్రామసభలను సందర్శించి, ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సిబ్బందికి తగు సూచనలను, సలహాలను అందించారు. ఇది ఇలా ఉండగా దుమ్ముగూడెం మండలంలో 7వ రోజు చిన్ననల్లబెల్లి, కొత్తపల్లి, పర్ణశాల, సింగవరం, డబ్ల్యూఎల్ రేగుబల్లి గ్రామపంచాయతీలలో గ్రామసభలు జరిగాయి. శుక్రవారం జరిగిన గ్రామసభలలో ప్రజల వద్ద నుండి 2120 దరఖాస్తులు స్వీకరించినట్లు దుమ్ముగూడెం మండల అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్ రావు, ఎంపీడీఓ జి.ముత్యాలరావు, ఎంఈఓ సున్నం చంద్రయ్య, ఎవో నవీన్ కుమార్, ఏఈలు శ్రీరాం రాజ్ స్రుహస్, ఎంపీపీ రేసు లక్ష్మి, జెడ్పిటిసి తెల్లం సీతమ్మ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పటిష్ట పర్యవేక్షణ, భద్రత నడుమ దరఖాస్తులు డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలి



**- డేటా ఎంట్రీ పూర్తయ్యేంత వరకు సిబ్బందికి ఎలాంటి సెలవులు లేవు**

**- ఏ ఒక్క దరఖాస్తు కూడా నమోదు కాకుండా ఉండటానికి వీల్లేదు**

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, జనవరి 5 – ప్రభాతవార్త:**
పటిష్ట పర్యవేక్షణ భద్రత మధ్య ప్రజాపాలన ధరఖాస్తులు డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయం నుంచి నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో ప్రజాపాలన ధరఖాస్తులు డేటా ఎంట్రీ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రెండు షిఫ్టుల్లో నమోదు ప్రక్రియ చేపట్టాలని, గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డుల వారీగా టీములు కేటాయించాలని చెప్పారు. ఆన్‌లైన్ ప్రక్రియ చేపట్టేందుకు లాగిన్స్ కేటాయించినట్లు చెప్పారు. ధరఖాస్తులో ఉన్న అన్ని వివరాలు నమోదు చేయాలని, ఇతరత్రా వివరాలు నమోదు చేయొద్దని, ప్రతీరోజు డేటా ఎంట్రీపై నివేదికలు అందజేయాలని చెప్పారు. ధరఖాస్తులు డేటా ఎంట్రీ పూర్తి అయ్యేంత వరకు సిబ్బందికి ఎలాంటి సెలవులు అనుమతించవద్దని, ఆపరేటర్లు, కంప్యూటర్లు ఏర్పాటుకు గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డుల వారీగా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. శుక్రవారం జరిగిన గ్రామసభల్లో 51 పంచాయతీలు, 26 మున్సిపల్ వార్డుల నుంచి 46,470 గృహాల లబ్దిదారుల నుంచి 49,257 ధరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. డిసెంబర్ 28న ప్రారంభమైన ప్రజాపాలన గ్రామసభల్లో 441 గ్రామ పంచాయతీలు, 104 మున్సిపల్ వార్డుల్లో మొత్తం 3,09,797 గృహాల నుంచి 2,91,827 ధరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూధన్‌రాజు, డీపీవో రమాకాంత్, జెడ్పీ సీఈవో విద్యాలత, ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లా, సహకార అధికారి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనకు సమిష్టిగా ముందుకెళ్దాం

**- రోజుకు 2.24 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలి**

**- అన్ని విభాగాలు, ఏరియాల జీఎంలతో సీఎండీ బలరాం సమీక్ష**



**కొత్తగూడెం, జనవరి 5 – ప్రభాతవార్త:**
సింగరేణి కాలరీస్ ఈ ఏడాది నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనలో ప్రతీ రోజు విలువైందని, ఇందుకోసం ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సంస్థ సీఎండీ బలరాం స్పష్టం చేశారు. దేశ ఇంధన అవసరాలు రానున్న వేసవి కాలంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 21 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేందుకు వీలుగా రోజుకు 2.24 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించాలని ఆదేశించారు. నూతన సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన శుక్రవారం హైదరాబాద్ సింగరేని భవన్ నుంచి అన్ని ఏరియాల జీఎంలతో పాటు వివిధ విభాగాలజీఎంలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో పాలొనగని దిశానిర్దేశం చేశారు. ఉత్పత్తి, అడ్రియాలా లాంగ్‌వాల్ ప్రాజెక్టు సహా కంటిన్యూయస్ మైనర్లు, సీహెచ్‌పీలపై సమీక్ష చేయడంతో పాటు సంస్థ పురోభివృదినదపై దిశానిర్దేశం చేశారు. అంతకుముందు ఈ ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది మొదటి 9 నెలల కాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ తొలగింపు ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే బొగ్గు ఉత్పత్తిలో 5.15 శాతం వృద్ధితో 49.66 మిలియన్ టన్నుల రవాణాలో 8 శాతం వృద్ధితో 51 మిలియన్ టన్నులు, ఓబీ తొలగింపులో 6 శాతం వృద్ధితో 306.6 మిలియన్ క్యూబిక్ మీటర్ల మేరకు లక్ష్యాలను సాధించినట్లు చెప్పారు. ఇదే స్ఫూర్తితో రానున్న మూడు నెలల్లోనూ సమిష్టిగా లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సమీక్షలో డైరెక్టర్లు సత్యనారాయణరావు, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఈడీ జే.ఆల్విన్ తదితరులు పాల్గొన్నారు.